తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శనివారం

2 నవంబర్ 2024

సంపుటి : 02

సంచిక : 135

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## ఒక్క అంగుళం భూమిని వదులుకోం

- సైనిక దళాన్ని బలోపేతం చేస్తున్నాం
- అత్యాధునిక సైనిక జబితాలో చేర్చుతున్నా ప్రధాని మోదీ

తరంగాలు-న్యూఢిల్లీ,

భారత్-చైనా సరిహద్దులో బలగాల ఉపసంహరణ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతమున్న కేంద్ర ప్రభుత్వం దేశానికి సంబంధించిన ఒక్క అంగుళం భూమి విషయంలో కూడా రాజీపడబోమని ఆయన వ్యాఖ్యానించారు. "21వ శతాబ్దపు అవసరాలను దృష్టిలో ఉంచుకుని మనం మన సైన్యాలను, మన భద్రతా దళాలను -మిగతా 2లో




# జార్ఖండ్‌లో పొత్తులే కీలకం

- గిరిజన రాష్ట్రంలో పట్టు కోసం పోరాటం
- కాంగ్రెస్ కూటమితో పటిష్టంగా జెఎంఎం
- జెఎంఎం సహకారం లేకుండా ఏమీ చేయలేని స్థితిలో కాంగ్రెస్
- మరోమారు అధికారం కోసం బీజేపీ యత్నం

తరంగాలు-రాంచీ,

ఒకప్పుడు కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న జార్ఖండ్‌లో ఇప్పుడు పాలక జెఎంఎం సహకారం లేకుండా ఏమీ చేయలేని స్థితిలోకి కాంగ్రెస్ పార్టీ వెళ్లిపోయింది. సర్ఫరాజ్ అహ్మద్, సుబోధ్ కాంత్ సహాయ్, ఫుర్కాన్ అన్సారీ, -మిగతా 2లో





## అనలాగ్ స్పేస్ మిషన్‌ను ప్రారంభించిన ఇస్రో

- ఇస్రో ప్రారంభించిన తొలి భారీ అనలాగ్ మిషన్ ఇదే
- బేస్ స్టేషన్లలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు సన్నాహాలు

తరంగాలు-న్యూఢిల్లీ,

భారత అంతరిక్ష సంస్థ ఇస్రో తొలి అనలాగ్ స్పేస్ మిషన్‌ను లద్దాఖ్ లేహ్‌లో ప్రారంభించింది. హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ సెంటర్, ఆకా స్పేస్ స్టూడియో, లడఖ్ విశ్వవిద్యాలయం, ఐఐటీ బాంబే, లడఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సహకారంతో ఈ మిషన్ చేపట్టింది. మిషన్‌లో భాగంగా ఇస్రో లేహ్‌లో ఓ స్పేస్‌ను సృష్టిస్తుంది. ఇందులో మరో గ్రహంలో పరిస్థితులు ఎలా ఉంటాయో -మిగతా 2లో



## ఉచితంగా ఇసుక ఇస్తున్న ఎన్డీయే ప్రభుత్వం

- నాసిరకం మద్యం అమ్మితే చర్యలు తప్పవు
- మహిళలకు ఉచిత దీపంతో మేలు చేయాలన్న సంకల్పం
- డబ్బులు కట్టకుండానే సిలిండర్ ఇచ్చేలా ఆలోచన చేస్తున్నాం
- అమరావతిని పట్టాలకు ఎక్కించాం..విశాఖను ఆర్థిక రాజధాని చేస్తాం
- ఉచిత దీపం పతకం ప్రారంభించిన సిఎం చంద్రబాబు

తరంగాలు-శ్రీకాకుళం,

ఉచితంగా ఇసుక ఇస్తున్న ఏకైక ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వం అని సిఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. ఇసుక విషయంలో అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్టు కింద అరెస్టు చేస్తామని కూడా హెచ్చరించారు.. మా హయాంలో నాసిరకం మద్యం ఉండదు. బెల్టు షాపులు ఉండవు. బెల్టు షాపులు పెడితే బెల్టు తీస్తానని కూడా హెచ్చరించారు. కనీవినీ ఎరుగని విజయాన్ని అందించిన ప్రజల కోసం అనునిత్యం కష్టడతాం అని అన్నారు. మహిళలు అన్ని వేళలా -మిగతా 2లో



## భారత ఆర్థిక వేత్త బిబేక్ ఇకలేరు

- ఆర్థిక విధానాల రూపకల్పనలో కీలకపాత్ర
- సంతాపం తెలిపిన ప్రధాని మోదీ

తరంగాలు-న్యూఢిల్లీ,

ప్రముఖ ఆర్థికవేత్త, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆర్థిక సలహా మండలి చైర్మన్ బిబేక్ దెబ్రాయ్ కన్నుమూశారు. ప్రస్తుతం ఆయన వయసు 69. అనారోగ్యంతో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం 7 గంటలకు ఆయన మరణించినట్లు ఢిల్లీ ఎయిమ్స్ తెలిపింది. దెబ్రాయ్ మరణం పట్ల ప్రధాని మోదీ సంతాపం వ్యక్తం -మిగతా 2లో

## రాష్ట్రమంతటా పాదయాత్ర



- ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత
- రైతులను నట్టే ముంచి ..డైవర్షన్ పాలిటిక్స్
- వ్యతిరేతను ప్రజల్లోకి తీసుకుని వెళ్లే ఆలోచన
- అవసరమైతే పాదయాత్ర చేస్తామన్న కేటీఆర్

తరంగాలు-హైదరాబాద్,

ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఉందని, రాజకీయంగా తమకు అనుకూలంగా ఉందిన విపక్ష బిఆర్ఎస్ భావిస్తోంది. దీనిని తమకు అనుకూలంగా మలచుకునేందుకు ప్రజల్లోకి చొచ్చుకు వెళ్లాలని నిర్ణయించింది. ప్రభుత్వ కార్యక్రమాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని -మిగతా 2లో

## టిజి ఆర్టీసీ కీలక నిర్ణయం

- కార్గో సేవల విస్తరణపై దృష్టి
- పార్శిళ్లు నేరుగా ఇంటికి చేర్చనున్నట్లు ప్రకటన

తరంగాలు-హైదరాబాద్,

తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ మరో కీలక నిర్ణయం తీసుకుంది. సంస్థ నిర్వహిస్తున్న కార్గో సేవల ద్వారా బుక్ చేసుకున్న పార్శిళ్లను నేరుగా హోమ్ డెలివరీ చేయాలని నిర్ణయంచింది. దీపావళి పండగ సందర్భంగా -మిగతా 2లో

# మాది మంచి ప్రభుత్వమే..కానీ మెతక కాదు

- శాంతిభద్రతల విషయంలో రాజీపడేది లేదు
- వైకాపా తీరును సహించే ప్రసక్తి లేదు
- షర్మిల రక్షణ కోరితే తప్పకుండా అండగా ఉంటాం
- ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తూ పోతాం
- ఏలూరు జిల్లాలో ఉచిత దీపం పథకం ప్రారంభించిన పవన్ కళ్యాణ్

ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే ఊరుకునేది లేదు



తరంగాలు -ఏలూరు,

గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు సరిగా అమలు చేయలేదు.. కుటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేసి చూపుతోందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. దీపం పథకం కింద ఏడాదికి 2,684 కోట్లు, ఐదేళ్లకు13,425 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. దీపం ఉచిత సిలిండర్లు కోటి ఎనిమిది లక్షల మందికి ఇవ్వబోతున్నామని -మిగతా 2లో

# జార్ఖండ్‌లో పొత్తులే కీలకం

(మొదటి తరువాయి)

రాజేందర్ సింగ్, చంద్రశేఖర్ దూబే వంటి నాయకులతో కలకలలాడిన కాంగ్రెస్ ఇప్పుడు బలం తగ్గిఉంది. పొత్తులు ఫలించడం, సంక్షేమ పథకాలు సానుకూలించడంతోపాటు సోరెన్ అరెస్టుతో రాష్ట్రంలో వ్యక్తమైన సానుభూతి పాలక 'జెఎంఎం', 'ఇండియా' కూటమికి కలసి వస్తోందని భావిస్తున్నారు. బిజెపికి బయపడి, పార్టీ మార్పిళ్ల నుంచి కాపాడుకోవడానికి సిఎం తమ ఎంఎల్‌ఎలను రెండు మార్లు ఛత్తీస్‌గఢ్‌లో క్యాంపుల్లో పెట్టాల్సి వచ్చింది. ఇకపోతే 2019లో చేజారిన జార్ఖండ్‌ను తిరిగి పొందడానికి బిజెపి ఆదివాసీల మనసు గెలిచే సకల యత్నాలూ చేస్తోంది. జెఎంఎం బలంపై గట్టిగా దెబ్బకొట్టాలనే పట్టుదలతో పని చేస్తోంది. చేసిన తప్పును సరిదిద్దుకుంటున్న భావన జార్ఖండ్ ప్రజల్లోకి వెళ్లేలా, బిజెపి గెలిస్తేఊ డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి సాగుతుందని ప్రచారంలో చెబుతున్నారు. ఆదివాసీయేతర నాయకుడు రఘుబర్దాస్‌ని ముఖ్యమంత్రి చేసి ఆదివాసీల కోపానికి కారణమైనట్టు పార్టీ నాయకత్వం గ్రహించింది. అలాగే హేమంత్ సోరెన్ పై కేంద్ర దర్యాప్తు సంస్థల కేసు, అరెస్టుతో అది మరింతగా బలపడి, బిజెపి ఆదివాసీలకు వ్యతిరేకం అన్న భావన కలిగింది. అయితే ముర్మను రాష్ట్రపతిని చేయడం కొంత కలసి వస్తోంది. జార్ఖండ్‌లో ఏ కూటమినైనా.. అంతిమంగా పొత్తులే గట్టెక్కించాలి. ఏ ఒక్కరూ సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయగల ప్రజామద్దతు కూడగట్టే స్థితిలో లేరు. పొత్తుల్లో గెలిచి ప్రభుత్వాలు ఏర్పరచడం, విడిగా పోటీ చేసినపుడు ఓడి విపక్షంలో కూర్చోవడం.. ఈ అనుభవం ఇటు బిజెపి, అటు జెఎంఎం ఇద్దరికీ ఉంది. అందుకే పొత్తుల్ని ఖరారు చేసుకొని కూటమిగానే బరిలో దిగుతున్నారు. 81 స్థానాలున్న రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమైన మ్యాజిక్ నంబర్ 41. పార్టీల మధ్య పొత్తుతో పాటు సామాజిక సమీకరణాలపైన దృష్టిపెట్టి, గెలుపే లక్ష్యం చేసుకుంటున్నారు. 2014లో విడిగా పోటీచేసి 25స్థానాలు గెలిచిన జెఎంఎం, కాంగ్రెస్‌లు 2019 ఎన్నికల్లో కలిసి పోటీచేసి 47 స్థానాలు గెలిచి, ప్రభుత్వం ఏర్పరిచారు. 2014లో ఆల్ జార్ఖండ్ స్టూడెంట్స్ యూనియన్ (ఎజెఎస్‌యు)తో పొత్తు పెట్టుకొని 42 సీట్లు నెగ్గిన బిజెపి, 2019లో పొత్తులు బెడిసి 25 సీట్లకు పరిమితమైంది. ప్రభుత్వం పోయింది. 16శాతం జనాభాగా ఉన్న కుర్మీ మహతోల్లో పట్టున్న ఎజెఎస్‌యు కనీసం 14 అసెంబ్లీ సీట్లలో ప్రభావం చూపుతుంది. రాష్ట్రంలోని 7 జిల్లాలు, 20 సీట్లలో ప్రభావం గల ముస్లీంలు సుమారు 15 శాతంగా ఉన్నారు. ఒబిసి జనాభా 46శాతం ఉంది. అందుకే, బిజెపి(68), ఎజెఎస్‌యు(10), జెడి(యు)(2), ఎల్‌జెపి(1) కలిసి పోటీ చేయాలని సయోధ్యతో ఉన్నాయి. 'ఇండియా' కూటమిలోనూ సీట్ల పంపకాలు జరిగినా.. మూడు స్థానాల్లో మిత్రపక్షాల అభ్యర్థులే పరస్పరం పోటీలో ఉండే పరిస్థితి తలెత్తింది. జెఎంఎం (43), కాంగ్రెస్ (30), రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి)(5), సిపిఐ-ఎంఎల్ (3) పార్టీలు కలిసి మొత్తం 81 స్థానాల్లో పోటీ చేయాలనుకున్నారు. కానీ, కాంగ్రెస్‌కు కేటాయించిన రెండు సీట్లలో ఆర్‌జెడి, సిపిఐ-ఎంఎల్‌కు కేటాయించిన ఒక చోట కాంగ్రెస్.. పొత్తులకు విరుద్ధంగా పోటీలో దిగుతున్నాయి. ఇన్ని సంక్లిష్టతల మధ్య జార్ఖండ్ గెలుపు ఎవరిని వరించనున్నదో నవంబరు 23 న తేలనుంది.

# రాష్ట్రమంతటా పాదయాత్ర

(మొదటి తరువాయి)

భావిస్తోంది. ఇందులో భాగంగా కెటిఆర్ పాదయాత్ర ఆలోచన చేస్తున్నారు. అలాగే కార్యకర్తల ఆకాంక్షల మేరకు భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. పార్టీ కార్యకర్తలు అంతా కోరుతున్నందున భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని కేటీఆర్ అన్నారు. ఎక్స్ వేదిగా నిర్వహించిన 'ఆస్క్ కేటీఆర్' క్యాంపెయిన్‌లో యూజర్లు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. దేశంలోని అనేక పార్టీల నేతలు ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టడంతోపాటు, పార్టీలను బలోపేతం చేసేందుకు పార్టీ అధ్యక్షులు పాదయాత్రలు చేస్తున్నారు, మీరెప్పుడు చేస్తారని అడిగారు. దీనికి స్పందించిన కేటీఅర్ ఖచ్చితంగా తన పాదయాత్ర ఉంటుందని వెల్లడించారు. దాదాపు గంటన్నపాటు సాగిన ఈ సంభాషణలో కేటీఆర్ అనేక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. కాంగ్రెస్ పాలన తెలంగాణకు ఒక శాపంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే ఉద్దేశం ఏమాత్రం లేదు. అందుకే అబద్దాలు, అసత్యాల మీద సమయం గడుపుతూ ప్రజలను మోసం చేస్తున్నది. గత పది నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ చేసిన ఒక్క మంచి కూడా గుర్తుకు రావడం లేదు. అబద్ధపు హామీల మీద ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ నుంచి ఇంతకంటే గొప్ప పరిపాలన ఆశించలేం. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రాజకీయ వేధింపులను ప్రారంభించింది. అయితే వీటికి భయపడేది లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. సన్నవడ్లకు కూడా బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ హామీ బోగస్‌గా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ఓట్లు వేసి మద్దతు ధర లేక రైతుబంధు లేక నష్టపోతున్న రైతన్నల తరఫున పోరాడుతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పాలన ఫ్రమ్ ఢిల్లీ, టూ ఢిల్లీ, ఫర్ డీల్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు. నాలుగేండ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారం పోవడం ఖాయమని కేటీఆర్ అన్నారు. అయితే కొత్త ప్రభుత్వానికి ప్రస్తుత సర్కార్ చేసిన నష్టం నుంచి తెరుకొని ముందుకు తీసుకుపోవడం అతిపెద్ద సవాలుగా మారుతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక ప్రగతి పూర్తిగా పతనమైందని చెప్పారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం వెనక్కి పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆదాయ వనరులు నుంచి మొదలు వ్యవసాయ రంగం, అన్ని రంగాలు తిరోగమనంలో ఉన్నాయన్నారు. నిరుద్యోగిత పెరిగిందన్నారు. తెలంగాణ నుంచి అనేక కంపెనీలు వెనక్కి వెళ్లిపోతున్నాయని చెప్పారు. ఈ అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ప్రణాళికలు ఉన్నాయో ఎవరికీ తెలియడం లేదన్నారు. కాంగ్రెస్ పాలన వలన జరుగుతున్న నష్టాన్ని పూడ్చుకోవడం అప్పుడప్పుడే సాధ్యం కాదు అన్నారు. కాంగ్రెస్ దళారీ ప్రభుత్వం రైతులను నిండా ముంచిందని కేటీఆర్ ఆరోపించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవడం, పంట కొనుగోళ్లపై ఆయన స్పందించారు. వానాకాలం వరికోతలు సాగుతున్నప్పటికీ.. రైతుబంధు, రైతుభరోసా ఊసే లేదని ఆక్షేపించారు. కనీసం పంట కొనుగోలు చేయడం లేదని.. దీంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అకాల వర్షాలకు చాలాచోట్ల కల్లాల్లో, మార్కెట్ యార్డుల్లో ధాన్యం తడిసిందని పేర్కొన్నారు. ఈ సీజన్లో 91 లక్షల 28 వేల టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని చెప్పి.. అక్టోబర్ 28 వరకు 913 మంది రైతుల నుంచి కేవలం 7,629 టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేశారని తెలిపారు. 'రైతన్న అంటే ఎంత నిర్లక్ష్యమో చూడండి' అని వ్యాఖ్యానించారు. దళారులతో కుమ్మక్కైన కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయడం లేదని.. ఇప్పటివరకు పూర్తిస్థాయిలో మిల్లుల కేటాయింపు జరగలేదని కేటీఆర్ విమర్శించారు. సేకరించిన ధాన్యాన్ని ఏ మిల్లుకు పంపాలో తెలియక ఐకేపీ కేంద్రాల్లోను కొనుగోలు ప్రక్రియ నిలిచిందన్నారు. కనీసం పండించిన చేసిన పంటను కొనుగోలు కూడా చేయడం లేదని.. ఫలితంగా రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాలకు చాలా చోట్ల కల్లాలలో, మార్కెట్ యార్డుల్లో ధాన్యం తడిసి ముద్దయ్యిందని పేర్కొన్నారు. ఈ సీజన్‌లో 91.28 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామన్నారని.. అక్టోబర్‌లో నెలలో 8.16 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని పౌరసరఫరాల శాఖ లక్ష్యంగా పెట్టుకుందని గుర్తు చేశారు. అక్టోబర్ 28 నాటికి వరకు 913 మంది రైతుల నుంచి కేవలం 7,629 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారని.. దాన్ని బట్టి రైతన్న అంటే ఎంత నిర్లక్ష్యమో ప్రజలు చూడాలన్నారు. దళారులతో కుమ్మక్కు అయిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం లేదని.. నేటి వరకు పూర్తి స్థాయిలో మిల్లుల కేటాయింపు జరగనేలేదని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని ఏ మిల్లుకు పంపాలో తెలియక.. ప్రారంభించిన ఐకేపీ కేంద్రాల్లోను కొనుగోలు ప్రక్రియ నిలిచిందన్నారు. రైతులు కల్లాల్లో కన్నీళ్లు పెడుతుంటే... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం డైవర్షన్ పాలిటిక్స్‌లో బిజీబిజీగా ఉన్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు శాపంగా మారిందని ఆయన అన్నారు. ప్రస్తుత పాలన ఫ్రం దిల్లీ, టూ దిల్లీ, ఫర్ దిల్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో జరిగిన పతనం నుంచి తెలంగాణ కోలుకోవడం అసాధ్యమని చెప్పారు. ప్రజలపక్షాన కొట్లాడటమే ప్రస్తుతం తమముందున్న బాధ్యత అని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో భారాస తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. 'పార్టీ కార్యకర్తలు అంతా కోరుతున్నందున కచ్చితంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృతస్థాయి పాదయాత్ర నిర్వహిస్తానని అన్నారు. కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారు. పార్టీకీ మార్గదర్శనం చేస్తున్నారు. పార్టీ నేతలపై వేధింపులు,అక్రమ కేసులు పెడుతున్న పోలీసులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి. మా సోషల్ మీడియా వారియర్లు అద్భుతంగా పని చేస్తున్నారని కేటీఆర్ తెలిపారు.

## ఉచితంగా ఇసుక ఇస్తున్న ఎన్డీయే ప్రభుత్వం

(మొదటి తరువాయి)

ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దీపం 2.0లో భాగంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం ఈదుపురంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈదుపురంలో ఏర్పాటు చేసిన ప్రజావేదికలో సీఎం మాట్లాడారు. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలవాలని చెప్పిన విషయం నాకు గుర్తుంది. గ్యాస్ సిలిండర్‌కు మీరు కట్టిన డబ్బు 48 గంటల్లో రిఫండ్ అయ్యేలా చూస్తాం. సిలిండర్‌కు డబ్బు కట్టే పనిలేకుండా చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. కట్టెల పొయ్యితో మహిళలు పడిన బాధలు నాకు తెలుసు. దీపం పథకం కింద సిలిండర్ ఇచ్చి మహిళల కష్టాలు తీర్చా. డ్వాక్రా సంఘాలకు మళ్లీ పూర్వ వైభవం తెస్తాం. మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా మారుస్తాం అని అన్నారు. 64లక్షల మందికి పింఛను ఇస్తున్న ప్రభుత్వం మనదేనని గుర్తు చేశారు అన్ని రాష్ట్రాల కంటే మనమే ఎక్కువ పింఛను ఇస్తున్నాం అని అన్నారు. ఆర్థిక సమస్యలు ఉన్నా పథకాలు అమలు చేస్తున్నాం. ప్రభుత్వం వద్ద డబ్బు లేదు.. ప్రజలకు అండగా ఉండాలనే మనసుంది. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు అండగా ఉన్నాం. పింఛను మొత్తాన్ని 3 నెలలకు ఒకసారి కూడా తీసుకోవచ్చన్నారు. పింఛను ఎవరు ఆపినా నిలదీయండి.. అది మీ హక్కు. పింఛను డబ్బును ఇంటి వద్దే గౌరవంగా ఇవ్వాలని ఆదేశించామని అన్నారు. ఇకపోతే అమరావతిని మళ్లీ పట్టాలపైకి ఎక్కించామని అన్నారు. అమరావతిని మళ్లీ గాడిలో పెట్టాం. కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించింది. విశాఖను ఆర్థిక రాజధాని చేస్తామన్న హామీని నిలబెట్టుకుంటామని చెప్పారు.

## మాది మంచి ప్రభుత్వమే..కానీ మెతక కాదు

(మొదటి తరువాయి)

పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఏలూరు జిల్లా ద్వారక తిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దీపం పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. 14 ఏళ్ల క్రితం ఐఎస్ జగన్నాథపురం ఆలయానికి వచ్చాను.. ఇక్కడ స్వయంభుగా వెలసిన లక్ష్మీనరసింహ స్వామిని ఎప్పుడు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటానని చెప్పారు. లక్ష్మీ నరసింహస్వామి 14 ఏళ్ల పరీక్ష పెట్టాడు.. గతంలో ఎదురైన ఓటమితో జీవితం అంధకారం అయ్యింది.. అలాంటి సమయంలో జనసైనికులతో పాటు ధైర్యం ఇచ్చింది లక్ష్మీనరసింహస్వామి అని పవన్ కళ్యాణ్ అన్నారు. దీపం పథకం కేవలం వంటింట్లో వెలగడానికే కాదు.. పేదల ఆకలి తీర్చడానికి అని తెలిపారు. ఐఎస్ జగన్నాథపురం ఆలయానికి రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టబోతున్నామని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలన్నీ పక్కాగా అమలు చేస్తాం.. హామీలు అమలు చేయకపోతే జనసైనికుల ప్రేమ ఎంత బలంగా ఉంటుందో కోపం కూడా అంతే బలంగా ఉంటుందని చెప్పారు. పదవి వచ్చాక పదింతలు ఎక్కువగా కష్టపడే వ్యక్తిని అని అన్నారు. అభిమానులు సినిమా పేర్లు జపించడం కంటే భగవన్నామస్మరణ చేస్తే ఇంకా బాగుంటుంది.. సినిమాలో ఒక సరదా మాత్రమే.. సినిమాలు ఉండాలని అన్నారు. వైసీపీ చేసిన తప్పుడు విధానాల వల్ల వ్యవస్థ పాడయింది.. వైసీపీ ఓడి 11 సీట్లు మిగిలినా వాళ్ళ నోళ్లు మూతపడటం లేదు.. వైసీపీ నేతలకు చింత చచ్చినా పులుపు చావలేదు. వైసీపీకి 11సీట్లువచ్చినా విమర్శలు మానలేదు. మూడు నెలలుగా వైసీపీ నేతలకు నోరు ఎక్కువైంది. ఇది మంచి ప్రభుత్వమే కానీ, మెత్తని ప్రభుత్వం కాదు. మీకు యుద్ధమే కావాలనుకుంటే సిద్ధమే.. కానీ అభివృద్ధికి ఉపయోగపడే యుద్ధం కావాలి. ఆడబిడ్డలకు ఆపద కలిగించినా, చాలా తీవ్రంగా పరిగణిస్తాం. నేరాలు పెరిగాయి, శిక్షలు తగ్గాయి.

## ఒక్క అంగుళం భూమిని వదులుకోం

(మొదటి తరువాయి)

ఆధునిక వనరులతో బలోపేతం చేసుకుంటున్నాం. ప్రపంచంలో అత్యాధునిక సైన్యాల జాబితాలో చేర్చుతున్నాం. ఈ ప్రయత్నాలకు ఆధారం రక్షణ రంగంలో స్వావలంబన" అని నరేంద్ర మోదీ అన్నారు. గుజరాత్‌లోని కచ్ఛ్‌లో ఉన్న సర్ క్రీక్ ప్రాంతంలోని లక్కీ నాలా వద్ద బీఎస్‌ఎఫ్, ఆర్మీ, నేవీ, వైమానిక దళ సిబ్బందితో ఇవాళ (గురువారం) ఆయన దీపావళిని జరుపుకున్నారు. "నేడు అభివృద్ధి చెందిన దేశంగా అవతరించడమే లక్ష్యంగా వేగంగా ముందుకు సాగుతున్న వేళ మీరందరూ (సైనికులు) ఈ కలల రక్షకులు" అని మోదీ అన్నారు. కాగా తూర్పు లడఖ్ దగ్గర చైనా-భారత్ బలగాల ఉపసంహరణ ప్రక్రియ దాదాపు పూర్తవుతున్న నేపథ్యంలో ప్రధానమంత్రి మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా సరిహద్దు పర్యాటకం జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని, దీని గురించి పెద్దగా చర్చించలేదని మోదీ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఎప్పటిలాగానే ఈ సంవత్సరం కూడా దీపావళి పండగను సైనికుల మధ్య జరుపుకున్నారు. ఇందుకోసం ఆయన ఈ రోజు (గురువారం) గుజరాత్‌లోని కచ్ఛ్‌లో సర్ క్రీక్‌లోని లక్కీ నాలా వద్ద బీఎస్‌ఎఫ్, ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ సిబ్బందిని కలిశారు. ఆర్మీ యూనిఫాం ధరించి సైనికులతో గడిపారు. అక్కడున్న సైనికులకు ఆయన పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సైనికులకు స్వీట్లు పంచిపెట్టారు.

## అనలాగ్ స్పేస్ మిషన్‌ను ప్రారంభించిన ఇస్రో

(మొదటి తరువాయి)

అలాగే ఉంటాయి. దాంతో భూమికి దూరంగా ఉన్న ప్రదేశాల్లోని బేస్ స్టేషన్లలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు ఇస్రో సన్నాహాలు చేయనున్నది. ఇస్రో లేహ్‌లో ప్రారంభించిన తొలి భారీ అనలాగ్ మిషన్ మిషన్ ఇదే. అంతరిక్షం, ఏదైనా ఖగోళ వస్తువు తరహాలో వాతావరణం, పర్యావరణాన్ని పోలి ఉంటుంది. నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా శాస్త్రవేత్తలు తీర్చిదిద్దుతుంటారు. అందులో వ్యోమగాములకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. రాబోయే రోజుల్లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ కీలకమైన మిషన్లు చేపట్టనున్న విషయం తెలిసిందే. ఇందులో కీలకమైన మిషన్ గగన్‌యాన్. ఇందులో మిషన్‌లో తొలిసారిగా అంతరిక్షంలోకి వ్యోమగాములను పంపబోతున్నది. ఈ పరిస్థితుల్లో అనలాగ్ మిషన్ కీలకంగా మారనున్నది. రాబోయే కాలంలో వ్యోమగాములకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. లద్దాఖ్‌లోని వాతావరణ పరిస్థితులు కొంత వరకు చంద్రుడు, మార్స్ పరిస్థితులను పోలి ఉంటాయి. చల్లని, పొడి వాతావరణం, ఎక్కువ ఎత్తు ఉండడంతో ఇక్కడి నుంచి దీర్ఘకాలిక అంతరిక్ష మిషన్ల కోసం సన్నాహాలకు ఉపయుక్తంగా ఉండనున్నది. అనలాగ్ మిషన్‌లో పాల్గొనేవారంతా ఇతర గ్రహాలు, స్పేస్‌షిప్‌ల్లో ఉండే పరిస్థితులు అనుభవిస్తారు. భవిష్యత్‌లో ఇక్కడే అంతరిక్ష యాత్రకు సిద్ధం కానున్నారు. నిర్వహణ, మానసిక స్థితిని సైతం శాస్త్రవేత్తలు పర్యవేక్షించనున్నారు.

## భారత ఆర్థిక వేత్త బిబేక్ ఇకలేరు

(మొదటి తరువాయి)

చేశారు. దెబ్రాయ్.. ఆర్థిక, చరిత్ర, సంస్కృతి, రాజీకాయలు, ఆధ్యాత్మికత వంటి విభిన్న రంగాల్లో ప్రావీణ్యం కలిగిన వ్యక్తి అని కొనియాడారు. భారత ఆర్థిక విధానాల రూపకల్పనలో ఆయన చెరగని ముద్ర వేశారన్నారు. అంతేకాకుండా ప్రజా విధానానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. పద్మశ్రీ గ్రహీత అయిన దెబ్రాయ్.. భారత ఆర్థిక విధానాలను రూపొందించడంలో ప్రధాన పాత్ర పోషించారు. డెబ్రాయ్ అనేక పుస్తకాలు, పత్రాలు, ప్రముఖ కథనాలను రచించారు. పలు వార్తాపత్రికల్లో బహుళ సంపాదకులుగానూ పనిచేశారు. మహాభారతం, భగవద్గీత, హరివంశం, వేదాలు, వాల్మీకి రామాయణం సహా శాస్త్రీయ సంస్కృతి గ్రంథాలను సంక్షిప్త రూపంలో ఆంగ్లంలోకి అనువదించారు. ఆయన కలకత్తాలోని ప్రెసిడెన్సీ కాలేజీ, పూణెలోని గోఖలే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాలిటిక్స్ అండ్ ఎకనామిక్స్‌కి ఛాన్సలర్‌గా పనిచేశారు. నవంబర్ 2004 నుంచి డిసెంబర్ 2009 వరకు నేషనల్ మ్యానుఫ్యాక్చరింగ్ కాంపిటీటివ్ కౌన్సిల్‌లో సభ్యుడిగా ఉన్నారు. రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికను సిఫార్సు చేసేందుకు జార?ండ్ ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన కమిటీకి ఆయన ఛైర్మన్‌గానూ వ్యవహరించారు. అతను రాజస్థాన్‌లో ముఖ్యమంత్రి ఆర్థిక సలహా మండలి సభ్యుడు కూడా. 2014 నుంచి 2015 వరకూ భారతీయ రైల్వేలను పునర్నిర్మించడానికి రైల్వే మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన హైపవర్డ్ కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరించారు. 5 జనవరి 2015న ఆయన నీతీ ఆయోగ్‌లో శాశ్వత సభ్యునిగా నియమితుడయ్యారు. సెప్టెంబర్ 2017లో దెబ్రాయ్.. ప్రధానమంత్రికి ఆర్థిక సలహా మండలి ఛైర్మన్‌గా నియమితులయ్యారు.

## టిజి ఆర్టీసీ కీలక నిర్ణయం

(మొదటి తరువాయి)

అక్టోబర్ 31వ తేదీ నుంచి ఈ సేవలను ప్రారంభించింది. ఈ సేవలు రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి వచ్చాయని తెలిపింది. అలాగే ఈ సేవల ద్వారా బుక్ చేసుకునే పార్సిళ్లకు కేజీల బట్టి రుసుం వసూల్ చేస్తామని వివరించింది. కేజీ నుంచి ఐదు కేజీల వరకు రూ. 50. అలాగే కేజీ బరువు దాటిన నాటి నుంచి ఐదు కేజీల వరకు రూ. 60. ఐదు కేజీల నుంచి 10 కేజీల వరకు రూ. 65. పది కేజీలపై నుంచి 20 కేజీల వరకు రూ. 70. 20 కేజీలపై నుంచి 30 కేజీల వరకు రూ. 75 వసుల్ చేస్తామని టీజీఎస్‌ఆర్టీసీ తెలిపింది. కార్గో సేవలతో టీజీఎస్‌ఆర్టీసీకి మంచి లాభాలు వచ్చాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాగే ఈ కార్గో సేవల వలే... పార్సిళ్ల సేవలతో హోమ్ డెలివరీ చేస్తే.. సంస్థకు మరింత ఆదాయం వస్తుందని టీజీఎస్‌ఆర్టీసీ ఉన్నతాధికారులు భావిస్తున్నారు. మరోవైపు తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పేరిట మహాలక్ష్మి పథకం అమలు చేస్తుంది. ఈ పథకం వల్ల సంస్థకు నష్టం వస్తుందనే ప్రచారం ఉన్నా ప్రాచుర్యం పొందింది. ఈ క్రమంలో సంస్థ వివిధ మార్గాల్లో ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. అందులోభాగంగా పార్సిళ్లను హోమ్ డెలివరీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అలాగే వివిధ ప్రాంతాల నుంచి రాత్రి సమయంలో నగరానికి చేరుకునే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాంటి సమస్యలు ఎదుర్కొనే వారు.. 040 69440000, టోల్ ఫ్రీ నెంబర్ 8008432929, 040-30102829 నెంబర్లకు ఫిర్యాదు చేయవచ్చని ఆర్టీసీ అధికారులు సూచిస్తున్నారు. ఇలా ఫిర్యాదు చేయడం వల్ల ఆ యా మార్గాల్లో రాత్రి వేళ్లలో బస్సుల సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామని వివరిస్తున్నారు.

# రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం....





**-సన్న వడ్లకు ఎంఎస్పి తో పాటు రూ.500 బోనస్...**

**-త్వరలోనే తెల్ల రేషన్ కార్డుదారులకు రేషన్ షాప్ ల ద్వారా సన్న బియ్యం..**

**-విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం,గురుకులాలకు సన్న బియ్యం అందజేయడం కోసమే సన్న వడ్లకు ప్రోత్సాహం...**

**-రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది..**

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు,తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి...**

**తరంగాలు ప్రతినిధి/వరంగల్ :**
రైతులు క్షేమంగా ఉండాలి...రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలని... రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధరతోపాటు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి నాగరాజు,తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు.గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 64వ డివిజన్ పరిధిలోని టేకులగూడెం గ్రామంలో దర్గా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్



చైర్మన్ జంగా రాఘవరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సన్న వడ్లకు మార్కెట్ ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తున్నట్లు దీని కోసం 25వేల కోట్ల నిధులను సమాకూర్చినట్లు తెలిపారు. ఎలాంటి నిబంధనలు లేకుండా రైతులు ఎన్ని క్వింటాలు పండించినా రూ.500బోనస్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. రెండు రకాల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దొడ్డు రకం,సన్న రకం వడ్లను వేరు వేరుగా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం అమ్మిన రైతులకు రెండు, మూడు రోజులలో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే తెల్ల రేషన్ కార్డుదారులకు రేషన్ షాప్ ల ద్వారా పంపిణీ చేసేందుకు ఏర్పాటులు చేస్తుందని అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం, గురుకులాలకు సన్న బియ్యం అందించనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే సన్న వడ్లకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9నెలలలోనే 18వేల కోట్ల రుణాలు మాఫీ చేసినట్లు, మరో 3,4 నెలలలో మరో 12వేల కోట్ల రుణాలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని, ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టుకొని రాజకీయ పార్టీలు మాట్లాడాలని సూచించారు. 43లక్షల మంది రైతులకు 31వేల కోట్ల రుణాలను మాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమనీ అన్నారు. అర్హులైన రైతులందరికి రుణ జరుగుతుందని,ఎవరూ అధైర్యపడవద్దని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళల ద్వారా నిర్వహించాలానే ఐ.కే.పీలు మరియు పాక్స్ అధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే మా దృష్టికి తీసుకురావాలని అన్నారు.హాలో రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న నా దయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి కాల్ చేసి మీ సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహ రెడ్డి,పాక్స్ చైర్మన్ వనం రెడ్డి,సొసైటీ డైరెక్టర్స్, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘుచందర్,కాజీపేట మండల అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్,మండల మహిళా అధ్యక్షురాలు నీలం రజినీ, మండల కిసాన్ అధ్యక్షుడు నీలం వేణు, డివిజన్ అధ్యక్షుడు కుర్ల మోహన్, గ్రామ పార్టీ అధ్యక్షుడు శివరాజ్ డివిజన్, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, ఎమ్మార్వో, రైతులు హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు పిహెచ్సీ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం రోజు జిల్లా కలెక్టర్ హనుమంతరావు పర్యటించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి సామాజిక సర్వే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ సర్వే కార్యక్రమంలో పాల్గొనే స్పెషల్ ఆఫీసర్లు, అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, సర్వే కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.అనంతరం వారు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. సమయపాలన పాటించని వైద్యులు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్. పేషంట్స్ ని వివరాలు అడిగి తెలుసుకుని, అటెండన్స్ రిజిస్టర్ ని పరిశీలించిన కలెక్టర్. సూపరింటెండెంట్ డాక్టర్ స్వప్న రాథోడ్ తొ పాటు ఇద్దరు డ్యూటీ డాక్టర్స్ సమయపాలన పాటించనందుకు షోకాస్ నోటీస్ జారీచేశారు. ఆలేరు మండలం స్పెషల్ ఆఫీసర్ గోపాల్ విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు షాకాజ్ నోటీస్ జారీ చేసిన కలెక్టర్.విధులలో అలసత్వం నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయంటున్న కలెక్టర్ హనుమంత్ రావు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులకు జలక్ ఇస్తున్న నూతన కలెక్టర్ హన్మంత్ రావు.కలెక్టర్ ఆకస్మిక పర్యటనలతో హడలిపోతున్న మండలాలలోని ఉద్యోగులు.

## విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి స్వాగతం

**-పలికిన నీడ్స్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ కానుగంటి శ్రీశైలం**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన సందర్భంగా వారికి స్వాగతం పలికిన ఆత్మకూరు(ఎం)మండల నీడ్స్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ కానుగంటి శ్రీశైలం ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో నీడ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి


**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మదార్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం రోజు భారతరత్న మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ 40 వ వర్ధంతిని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి గంగాపురం మల్లేష్ , ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండా పాండురంగం విచ్చేసి వారికి నివాళు లర్పించారు.పచ్చిమట్ల మదర్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి, మహిళా శక్తికి, ధైర్య సాహసాలకు ప్రతీక, దొరతనం, జమీందారు వ్యవస్థను అంతం చేసిన దీశాలి, గరీబి హటావోతో పేదరికాన్ని, అసమానతల్ని, తగ్గించిన మహానేత. దేశం కోసం ప్రాణాలు వదిలిన శక్తి నారి ,పాకిస్తాన్ తో యుద్ధం చేసి బెంగాల్ స్వతంత్రాన్ని అందించిన వీరనారి, భారతదేశంలో పేదరికాన్ని పారద్రోలుతూ 20 సూత్రాలు ప్రవేశపడుతూ భారత ప్రజలకు గొప్ప సేవలు అందించిందిన వీర వనిత. అలీన విధానమే కాదు అనుబాంబు పరీక్షలు చేపట్టిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ అని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో జిల్లా నాయకులు కొల్లూరి యాదగిరి ,జిల్లా నాయకులు భూమండ్ల శ్రీనివాస్, కురుమ సంఘం అధ్యక్షులు బాల్ధ సిద్ధులు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుగ్గ కొమురయ్య, మాజీ వార్డు సభ్యులు కాంబోజు నాగరాజు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగు శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి వంగాల మల్లేష్ గౌడ్, ఆలేరు యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బుగ్గ మహేష్, యువజన కాంగ్రెస్ నాయకులు జూకంటి మధు, పంతంగి ఉదయ్, గాజరాజు సురేష్, వట్టిపల్లి మధు,అద్దమడుగు నాగరాజు, కొల్లూరు రంజిత్, జంగవెల్లి రాజశేఖర్, బాల్ధ మధు, గవ్వల సిద్ధులు, వంగాల సాయి కృష్ణ, ఆరేగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు కొల్లూరి ఆంజనేయులు, సీనియర్ నాయకులు వంగాల చంద్రమౌళి గౌడ్, బుగ్గ సత్తయ్య, బాల్ధ శ్రీశైలం, రమేష్ ,లోడే మల్లేష్, వస్పరి లింగం, షేక్ సుభాన్, బుగ్గ బాలయ్య, భూమండ్ల రవీందర్, శివరాత్రి యాదగిరి, వంగపల్లి రామయ్య,ఎన్ఎస్యూఐ మండల అధ్యక్షులు నిమ్మల నవీన్, శీల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ క్యాడర్

**-విదేశీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ కు చేరుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**





**తరంగాలు, ఆలేరు ఆర్సీ**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య లండన్ పర్యటన ముగించుకొని గురువారం రోజు సాయంత్రం హైదరాబాద్ లోని శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కి చేరుకున్నారు. దీంతో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని ఆలేరు నియోజకవర్గ మరియు రాష్ట్రంలోని పలు ప్రాంతల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు. ఆత్మీయులు పెద్ద ఎత్తున్న ఘనస్వాగతం పలికారు. అక్టోబర్ 21 సోమవారం రోజు సాయంత్రం లండన్ బయలుదేరి అక్కడ పలు ప్రాంతాలను సందర్శించారు. లండన్ పార్లమెంట్, థేమ్స్ నదిని, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ నివాసమున్న గృహాన్ని సందర్శించారు.వ్యక్తి గత పర్యటన ముగించుకుని కుటుంబ సభ్యులతో అక్టోబర్ 31గురువారం రోజు సాయంత్రం హైదరాబాద్ కు చేరుకున్నారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్యకి కాంగ్రెస్ పార్టీ క్యాడర్, అభిమానులు ఘనస్వాగతం పలికారు.

# కుటుంబ సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలోని తిమ్మాపురం గ్రామంలో సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ ,మరియు కుల సర్వే ఎన్యుమరేటర్ల తో కలిసి పంచాయతీ కార్యదర్శి మేడి స్వామి ప్రారంభించారు. సర్వేను చట్ట ప్రకారంగా చేయవలసిన ప్రక్రియని, ప్రణాళిక బద్ధంగా, సమర్థవంతంగా ఇంటింటి సర్వే నిర్వహించాలని



ఎన్యుమరేటర్లకు పంచాయతీ కార్యదర్శి సూచించారు. బాధ్యతాయుతంగా సర్వే నిర్వహించి సకాలంలో పూర్తి చేయాలని స్వామి తెలిపారు. ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా సక్రమంగా ప్రజలకు అందించుటకై ఈ సర్వే ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మేడి స్వామితో పాటు గ్రామంలోని ఎనిమరేటర్లు, పాల్గొన్నారు.

# ఏకశిలలో దీపావళి వేడుకలు







**తరంగాలు ప్రతినిధి /వర్ధన్నపేట :**
ఐనవోలు మండలం, ఖమ్మం హైవెలోని ఏకశిల సి.బి.ఎస్.ఇ. అండ్ స్టేట్ స్కూల్స్ నందు విద్యార్థులు, ఉపాధ్యాయులతో గురువారం దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏకశిల విద్యా సంస్థల చేర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి హాజరై మాట్లాడుతూ చిన్నారులకు, పెద్దలకు చాలా ఇష్టమైన పండుగని,అమావాస్య చీకట్లను తరిమికొట్టే వెలుగులు జీవితాలలో ప్రవేశించాలని,శ్రీ కేదారీశ్వరునకు భక్తి శ్రద్దలతో వ్రతమాచరించే గొప్ప పండుగని,నరకుడనే రాక్షసుడిని శ్రీ కృష్ణుడు సంహరించిన తీరును విద్యార్థులకు వివరించారు.ఇది కుల, మతాలకు అతీతంగా సహృదయంతో జరుపుకునే పండుగని, ప్రకృతిని




కాలుష్యం కాకుండా కాపాడి భవిష్యత్ తరాలకు అందించాలని, సోదరభావంతో అందరూ కలిసి మెలిసి ఆనందంగా జీవించాలని ప్రభోధించి, అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.డి. బాబా సుమారు రెండు వేల మంది విద్యార్థుల చేత "కాలుష్యానికి కారణమయ్యే బాణసంచా కాల్చమని, మట్టి దివ్వేలు వెలిగించి పర్యావరణ సమతుల్యతని కాపాడతామని, శాస్త్రీయ పద్ధతుల్ని పాటిస్తామని" ప్రమాణం చేయించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే సాంప్రదాయ దుస్తులతో, వెలిగించిన మట్టి దివ్వేలు చేతబూని,పాటలు, నృత్యాలతో సాంస్కృతిక సంబరాల సందడి చేశారు. అనంతరం అందరికీ స్వీట్స్ పంచి, పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ బాబా, వైస్ ప్రిన్సిపాల్ కూనూరు రవి కిరణ్, స్టాఫ్ ఇన్ చార్జీలు, ఉపాధ్యాయులు, అరుణ్ కుమార్,రాకేశ్,కె. రాజు, నర్సయ్య,అనిత,ఎల్లేశ్వరి, శ్రావ్య మరియు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ న్యాయవాదుల విధుల బహిష్కరణ.




**తరంగాలు/ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
గజియబాద్ లో... న్యాయవాదులపై పోలీసుల అక్రమ లాఠీ ఛార్జ్ ను ఖండిస్తూ... జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమం చేప్పట్టారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ కోర్ట్ ప్రాంగణంలో పోలీస్ ల విచక్షణారహిత చర్యలను తీవ్రంగా ఖండించారు...ఈ కార్యక్రమంలో అన్నెపాగ సుందరరావు,బత్తుల వెంకటరామయ్య, కరణం నరసింహరావు, పసుపులేటి సత్య శ్రీనివాసరావు, ఎం.కృష్ణయ్య, జి శ్రీనివాస గౌడ్, ఎం.ఆంజనేయులు, కే.శ్రీనివాసరావు, రావూరి ప్రసాద్, పూల నాగరాజు, దాసరి నాగేశ్వరావు, కరిసే రత్న బాబు, శ్రీధర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పై ఉన్న మాజీ ప్రధానమంత్రి ఉక్కు మహిళ తొలి మహిళ ప్రధాని వర్ధంతి సందర్భంగా స్వర్గీయ ఇందిరాగాంధీ విగ్రహానికి గురువారం రోజు పూల మాల వేసి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి . ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్, ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,కొరటికల్ మాజీ ఎంపిటిసి కట్టేకోల హన్మంతు గౌడ్, నాయకులు ఎద్దు వెంకటేశ్వర్లు, తండ శ్రీశైలం గౌడ్,నాగం లక్ష్మా రెడ్డి, మామిడి మోహన్ రెడ్డి, పైళ్ల గోపాల్ రెడ్డి,రంగ స్వామి గౌడ్, నోముల యాదగిరి, దొంతరబోయిన భాస్కర్, కోరే మల్లేశం,బొంత అంజయ్య, దొంతరబోయిన మురళీకృష్ణ, ఉగ్గే నరేష్,కొండపల్లి ముత్యాలు, ఎలగందుల మహేష్,బోడ శ్రీను, చిత్తర్ల అనిల్, కొండపల్లి సాంబ, తొండల అనిల్, పలుసం మహేష్, యాస సుభాష్ రెడ్డి,లోడి మహేష్, దిగోజు భరత్, తదితరులు పాల్గొన్నారు.

# దూడల ఉదయ్ కుమార్ మృతదేహానికి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





**తరంగాలు,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారజిపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దూడల ఉదయ్ కుమార్ విద్యుత్ షాక్ తో మృతిచెందగా అతడి అంత్యక్రియల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

# అమావాస్య సందర్భంగా అన్న ప్రసాద వితరణ



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్:**
మండల కేంద్రంలో అమావాస్య సందర్భంగా జఫర్గడ్ మండల ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి నెలలో అమావాస్య రోజున తల్లిదండ్రుల పేరు మీద అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. కొంతమంది దాతల సహకారంతో ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు శ్రవణ్ కుమార్. రామయ్య. శంకర్ యుగంధర్ సోమేశ్వర్. ఇమ్మడి అశోక్. సోమయ్య.చిన్న సంతోష్ సతీష్. దొడ్డ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య**



**తరంగాలు ప్రతినిధి/ జఫర్గడ్:**
మండల పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య అన్నారు.శుక్రవారం మండలంలోని తిమ్మాపురం, కోనయిచలం, కూనూరు, రఘునాథ్ పల్లి గ్రామాలలో రైతు కల్లాల వద్దకు వెళ్లి, ధాన్యం రాశులను సందర్శించి రైతు బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోవైపు అన్నదాతలను మబ్బులు అయోమయానికి గురిచేస్తున్నాయని,వరి కోతలు మొదలై రోజులు గడుస్తున్న ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కొనుగోలు లేకపోవడంతో వర్షం వస్తే ధాన్యాన్ని కాపాడుకోలేని పరిస్థితులలో ప్రైవేటు వారికి తక్కువ ధరకు ధాన్యాన్ని రైతులు అమ్ముకుంటున్నారని అన్నారు.వాస్తవానికి ప్రభుత్వ మద్దతు ధర 2320 కింటానికి ద్వారా ఉన్న, రైతుల పరిస్థితులను ఆసరా చేసుకుని ప్రైవేటు వ్యక్తులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని, రైతు ప్రభుత్వం అంటూ రైతులను నట్టేట ముంచుతున్నారని మండిపడ్డారు.మండలంలో కొనుగోలు సెంటర్ తిమ్మంపేటలో ప్రారంభించి, వదిలివేయడం జరిగిందన్నారు. మిగతా గ్రామాలలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకుంటూ నష్టపోతున్నారని అన్నారు.వెంటనే ప్రభుత్వం ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించని పక్షంలో రైతులను సమీకరించి ప్రతి గ్రామంలో నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. వెంటనే ప్రభుత్వం కానీ, స్థానిక ఎమ్మెల్యే చోరువతీసుకొని కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కొనుగోలు సెంటర్కు వచ్చిన రైతుల వరి ధాన్యానికి ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.కొనుగోలు సెంటర్లలో రైతులకు కనీస వసతులు కల్పించాలని అన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతు తెలంగాణ రైతు సంఘం పక్షాన డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో శ్యాగ యాదగిరి, సోడియం గంగరాజు ,శాగ శ్రీనివాస్ ,సాగ వెంకన్న, కోలా శ్రీకాంత్, అనుమానం మహేందర్, సోడియం నాగరాజు, శ్రావణ బోయిన శంకర్ ,సిక్కొండ భరత్, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి

**తరంగాలు, ఆలేరు ఆర్సీ**



భారత ఏకైక మొట్ట మొదటి మహిళా ప్రధాని ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భన్ని పురస్కరించుకొని గురువారం రోజు మోటకొండూర్ మండల కేంద్రంలో గ్రామశాఖ అధ్యక్షులు ఆనంతుల నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరబోయిన మల్లేష్ యాదవ్, జిల్లా జాయింట్ సెక్రటరీ భాస్కరుని రఘునాథరాజ్, మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం, ముఖ్య అతిధులుగా హాజరై నివాళులు అర్పించి మాట్లాడుతూ గరీబీ హటావో నినాదాన్నిచ్చి భారతదేశంలో పేదరికన్ని పారద్రోలుతూ 20 సూత్రాలు ప్రవేశపెడుతూ భారత ప్రజలకు గొప్ప సేవలు అందించిన ఘనత ఇందిరాగాంధీకి దక్కుతుందన్నారు. ఇందిరాగాంధీ ఆశయాసాధన దిశగా ఆమె స్ఫూర్తితో యువత ముందుకెళ్లాలని సూచించారు. గత తెరాస భాజపా ప్రభుత్వంలో ప్రధమశ్రేణి సంస్థలలో పని చేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టిన యువత కృషి అభినందనియమని రాబోయే రోజుల్లో వారికే అధిక ప్రధాన్యమివ్వాలని పార్టీ పెద్దలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ గౌరవ అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్, అరేగూడెం గ్రామశాఖ అధ్యక్షులు కొల్లూరి ఆంజనేయులు, ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్, వార్డు సభ్యులు కంబొజు నాగరాజు, మాజీ గ్రామశాఖ అధ్యక్షులు రేగు చంద్రశేఖర్, సీనియర్ నాయకులు ఎగ్గిడి వెంకటయ్య, బుగ్గ సత్తయ్య, మోటే ఎల్లయ్య, బొడ్డు నాగులు, నేతాజీ ఆటో యూనియన్ నాయకులు కట్కూరి రఘు, యువజన కాంగ్రెస్ నాయకులు జంపాల నాగచందర్, రేగు రమేష్, జంగవెల్లి రాజశేఖర్, భూమాండ్ల బంగారి, బుగ్గ శ్రీకాంత్, గడ్డం మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల విద్యార్థులతో దీపావళి వేడుకలు నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య.



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**



బిజగ్గయ్యపేట పట్టణంలో బలుసుపాడు రోడ్డులో గల అంబేద్కర్ గురుకుల (బాలికల) పాఠశాల నందు దీపావళి పండుగలకు వెళ్ళకుండా హాస్టల్లోనే ఉన్నటువంటి విద్యార్థులకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తానే ప్రత్యేకంగా బాణసంచా కొనుక్కొని వెళ్లి దగ్గరుండి పండుగ నిర్వహించి విద్యార్థులతో బాణసంచా కాల్పించి, వారికి స్వీట్స్ పంచి దీపావళి పండగ యొక్క విశిష్టతను వివరించారు. విద్యార్థులంతా హ్యాపీగా ఫీలయ్యారు. ఈ సందర్భంగా ఒక మహిళ అయినటువంటి సత్యభామ నరకాసుడిని వధిస్తుంది. బాలికలు, మహిళలు ఆ విధంగా ధైర్యంగా ముందుకు ఎదగాలి అని ఎమ్మెల్యే వారికి తెలియజేశారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# బెల్టు షాపులను రద్దు చేయాలి

**-సిండికేట్గైన వైన్స్ లు బెల్టు షాపుల కోసం ప్రత్యేక కౌంటర్ ఓపెన్ చేసి దందాలు**
**-నిబంధనలు పాటించని వైన్ షాప్ పై చర్యలు తీసుకోవాలి**
**-ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడంలో అనేక అనుమానాలకు తావిస్తుంది**
**-ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం వల్లే బెల్ట్ షాపులు, వైన్ షాపుల యజమానులు రెచ్చిపోతున్నారు**
**-ఇష్టానుసారంగా మద్యం పేరుతో దందా చేస్తున్న వైన్స్ బెల్ట్ షాపులు**

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మోత్కూర్ ఎక్సైజ్ శాఖ పరిధిలోని ఆత్మకూరు (ఎం), మండలంలో మోత్కూర్ కి చెందిన ఒక పత్రిక విలేకరీ అండదండలతో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వహన జరుగుతూ మద్యంను అధిక రేట్లకు అమ్ముతూ






దోచుకుంటున్న బెల్టు షాపులపై చర్యలు తీసుకొని వాటిని మూసివేయాలని, నిబంధనలు పాటించని వైన్ షాప్ లపై చర్యలు తీసుకోవాలని కోరుతూన్న ప్రజలు. మండలంలో వైన్ షాపుల నిర్వాహకులు సిండికేట్గా ఏర్పడి అక్రమ దందా చేస్తున్నారని, బెల్టు షాపులను ప్రోత్సహిస్తూ అధిక ధరలకు మద్యాన్ని అమ్ముతూ దోచుకుంటున్నారు. వైన్స్ షాపుల్లో కొన్ని బ్రాండ్లకు కృత్రిమ కొరతను సృష్టిస్తూ, బెల్ట్ షాపులకు సప్లై చేస్తున్నారు. వైన్ షాపులో యాజమానులు అధిక ధరలకు బెల్టు షాపులకు మద్యం సరాపార చేయడం బెల్టు షాపులు వాటిపై రేట్లు పెంచి అమ్మడం జరుగుతున్న ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడంలో అనేక అనుమానాలకు తావిస్తుందని, అధికారుల నిర్లక్ష్యం వల్లే బెల్ట్ షాపులు వైన్ షాపుల యజమానులు రెచ్చిపోయి ఇష్టానుసారంగా మద్యం వ్యాపారం చేస్తున్నారని, గతంలో అనేకసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని, వైన్ షాపులకు పర్మిట్ రూములకు అనుమతులు ఇస్తే బార్లను మించి పోతున్నారని, తినుబండారాల్లో నాణ్యత పాటించడం లేదు శుభ్రత పాటించడం లేదు, అధికారుల పర్యవేక్షణ లేదు. ఇష్టానుసారంగా మద్యం పేరుతో దందా చేస్తున్న వైన్ షాపులపై చర్యలు తీసుకొని, బెల్టు షాపులను రద్దు చేయాలని ఎక్సైజ్ అదికారులను కోరుతున్న నియోజకవర్గంలోని ఆత్మకూరు(ఎం) మండల ప్రజలు.

## నిరుపేద కుటుంబానికి కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

**-ఆపదలో ఉన్న వారికి కొండంత భరోసా కొప్పుల హరిదీప్ రెడ్డి**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన బొంగు దుర్గాప్రసాద్ కి ఇటీవల ఆపెండెక్స్ ఆపరేషన్ చేయించుకొని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి, నిమ్మారెడ్డి నరేందర్ రెడ్డి,సోలిపురం నర్సిరెడ్డి,మంగ శ్రీనివాస్, వంగపల్లి అర్జున్, జన్నపాల శేఖర్,దండు మల్లేష్, దండు నవీన్,దండు శశి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో దీపావళి వేడుకలు..


**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**



శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో దీపావళి పండుగ పర్వదినం పురస్కరించుకొని ఆలయ కార్య నిర్వహణ అధికారి మరియు డిప్యూటీ కమిషనర్ శ్రీబీహెచ్ వివిఎస్ కిషోర్ కుమార్ సూచనల మేరకుఓంకార రూపంలో దీపాలంకరణ ఆలయ అర్చకులు సిబ్బంది సమక్షంలో ఆలయ చైర్మన్ శ్రీ జంగాల శ్రీనివాసరావు ధర్మకర్త శ్రీ బెజవాడ శ్రీనివాసరావు ప్రధాన అర్చకులు శ్రీ మరియబోయిన గోపి బాబుఎంతో ఘనంగా ప్రారంభించినారు దేవాలయం మండపం వద్ద అన్ని దేవాలయముల వద్ద దేవాలయం రాజ గోపురం వద్ద ఎంతో సాంప్రదాయబద్ధంగా భక్తుల సమక్షంలో దీపాలు వెలిగించడం అయినది.

## నేటి నుంచే అమల్లోకి క్రెడిట్ కార్డుల కొత్త రూల్స్

**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**




నేటి నుంచే అమల్లోకి క్రెడిట్ కార్డుల కొత్త రూల్స్ క్రెడిట్ కార్డ్ వినియోగదారులకు ముఖ్య గమనిక. క్రెడిట్ కార్డు నిబంధనల్లో కొన్ని మార్పులు చోటుచేసుకున్నాయి. రివార్డు పాయింట్ల వ్యాలిడిటీ, ఆన్‌లైన్‌లో బిల్లుల చెల్లింపులు, ఫ్యూయెల్ సర్‌చార్జీల విషయంలో కోతలు, వాతలు విధించాయి. ఈ కొత్త రూల్స్ శుక్రవారం నుంచే అమల్లోకి వచ్చాయి. ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్ ఫైనాన్స్ ఛార్జీలను సవరించింది. నెలకు 3.50 శాతంగా ఉన్న మొత్తాన్ని 3.75 శాతానికి పెంచింది.

## లండన్ నుంచి నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యేని సన్మానించిన కాంగ్రెసు నాయకులు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
ఇటీవల లండన్ పర్యటన విజయవంతంగా ముగించుకొని యాదగిరిగుట్టలో తన నివాసానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఏ. ఎజాజ్,ఆలేరు ఒకటో వార్డ్ కౌన్సిలర్ చింతలఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కట్టే గుమ్ముల సాగర్ రెడ్డి, నాగిళ్ల కర్ణాకర్ రెడ్డి, భరత్ గౌడ్, సుడుగు శ్రీనివాస్ రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.

## హన్మకొండ లో నేపాల్ టిబెటన్ స్వెటర్స్ సూపర్ వస్త్ర ఎగ్జిబిషన్

**-ప్రారంభించిన శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ...**
**-ఏ ఐ సి సి సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

**తరంగాలు/హన్మకొండ ప్రతినిధి**
హనుమకొండ లోని అశోక హోటల్ ఎదురుగా పాత మునిసిపాలిటీ గ్రౌండ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన నేపాలి టిబెటన్ స్వెటర్ మార్కెట్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి టిబెటన్ వులెన్ స్వెటర్ మార్కెట్ అసోసియేషన్ హన్మకొండ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఏ ఐ సి సి సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని, వారి సంప్రదాయ పద్ధతిలో పూజ కార్యక్రమం నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి ఎగ్జిబిషన్ ప్రారంభించారు. అనంతరం ప్రతి షాపును సందర్శించి వాటి తయారు నాణ్యతలను అడిగి తెలుసుకుని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి యేటా శీతాకాలం ప్రారంభ దశ నుండి మార్చి వరకు హన్మకొండ నగర ప్రజలకు నేపాల్ టిబెటన్ వారు నాణ్యమైన ఉలెన్ తో తయారు చేసిన వివిద రకాల దుస్తులను చిన్న వారి నుండి పెద్దలకు ఉపయోగ పడే అన్ని రకాల దుస్తులను అతి తక్కవ ధరలకు అందించడం పట్ల ఎమ్మెల్యే వారిని అభినందించారు.నేపాలి టిబెటన్ రిఫ్యూజ్ హన్మకొండ వారికి ఎల్లవేళలా ఏ సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానని ప్రభుత్వపరంగా, వ్యక్తిగతంగా పేదలైన నేపాలి టిబెటన్ శరణార్థులకు సహాయం చేస్తానని వీరిని ప్రతి ఒక్కరు ఆదుకోవాలని ఈ శీతాకాల ఉలెన్ దుస్తులను ఏర్పాటు చేసిన టిబెటన్ మార్కెట్ను సందర్శణ చేసి హన్మకొండ ప్రజలు ఉపయోగించుకోవాలని పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.నేపాలి టిబెటన్ సంఘ హన్మకొండ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడతూ ప్రతి సంవత్సరం 6 నెలలు హన్మకొండలో ఉలెన్ తో తయారైన స్వెట్టర్స్,బెడ్ షీట్స్ వివిధ రకాల దుస్తుల వస్త్ర వ్యాపారం శీతాకాలం వరకు చేసుకొని తిరిగి మరల వారి వారి గ్రామాలకు వెళ్లి వ్యవసాయం చేసుకుంటారని ఇలాంటి వారికి మున్సిపాలిటీ కార్పొరేషన్, పోలీసులు,ప్రజలందరూ సహకరించాలని కోరారు.అనంతరం నేపాలీ టిబెటన్ యజమానుల అసోసియేషన్ హన్మకొండ అధ్యక్షులుబొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,కమిటీ సభ్యులు కలిసి ఎమ్మెల్యే ను, ఎన్ ఆర్ ఐ లను, పోలీసు వారిని, కార్పొరేటర్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. తరువాత టిబెటన్ సభ్యులు చేసిన నేపాలీ సాంప్రదాయ నృత్యం అందరిని ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ఎన్ ఆర్ ఐ పింగిలి భగవాన్‌రెడ్డి, 8 వ డివిజన్ కార్పొరేటర్ లక్ష్మి,డివిజన్ అధ్యక్షులు టి మనోహర్ రావు,పి. రాహుల్ రెడ్డి,ఎస్.ప్రణీత్ కుమార్,హన్మకొండ ఎ సి పి దేవేందర్ రెడ్డి, హన్మకొండ సి ఐ వి. సతీష్, నెహ్రూ, కే.వెంకట్, టిబెటన్ వులెన్ మార్కెట్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి ఆంగ్ల భాష పరిజ్ఞానం అందేలా చర్యలు

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-మత్తు పదార్థాల అలవాటు పడిన పిల్లలకు కౌన్సెలింగ్**
**-వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి ఆంగ్ల పరిజ్ఞానం అందేలా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం మామిళ్ళగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలు ఆంగ్ల పాఠ్యాంశం బోధిస్తున్న తీరును జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తరగతి గదిలో విద్యార్థినులతో కలిసి కూర్చొని పరిశీలించారు. ఆంగ్ల భాష పట్ల భయం అవసరం లేదని, ప్రతిరోజు ఒకరికొకరు కొంత సేపు ఆంగ్లంలో మాట్లాడుకుంటే భాషను సులువుగా నేర్చుకోవచ్చని అన్నారు. కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారిని ఆంగ్లంలో మాట్లాడించి,వారిని చైతన్య పరిచారు.అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై,బోధన ప్రమాణాలు, పాఠశాల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఆంగ్లం సులువుగా అర్థం చేసుకొని, మాట్లాడే విధంగ యూ కెన్ లెర్న్ స్పోకెన్ ఇంగ్లీష్ కార్యక్రమాన్ని మన ఖమ్మం జిల్లాలో అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి సైతం ఆంగ్ల పదాలు సరిగ్గా ఉచ్చరించి మాట్లాడే విధంగా బోధించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో 80 శాతం కంటే తక్కువ అటెండెన్స్ ఉన్న విద్యార్థుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హై స్కూల్ చదివే బాలికలకు పీరియడ్స్ టైంలో పాఠశాలకు గైర్హాజరు కాకుండా పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.బేస్ లైన్ పరీక్షను పక్కాగా నిర్వహించి క్రమపద్ధతిలో విద్యార్థుల ప్రమాణాలు పెంచేలా చూడాలని అన్నారు.పాఠశాలలో పిల్లల,ఉపాధ్యాయుల హాజరు,నాణ్యమైన భోజనం,పాఠ్యాంశాల బోధన విధానం, తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.సాధారణంగా ఉపాధ్యాయులకు బాగా చదివే పిల్లలపై శ్రద్ధ ఉంటుందని,మన పాఠశాలల్లో తరగతి గదులలో వెనుకబడిన విద్యార్థులపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు.పాఠశాలలో బాలికల టాయిలెట్ల నిర్వహణ పై శ్రద్ధ వహించాలని,టాయిలెట్లను రెగ్యులర్ గా శుభ్రం చేయాలని అన్నారు.పిల్లలకు చిన్నతనం నుంచి చేతులు కడుక్కునే అలవాటు వచ్చేలా చూడాలని అన్నారు.పాఠశాలల్లో కొంతమంది విద్యార్థులు మందు,మత్తు పదార్థాలకు అలవాటు పడినట్లు గుర్తించామని,వారి తల్లి దండ్రులకు సమాచారం అందించి కౌన్సిలింగ్ ఇచ్చేందుకు ప్రయత్నించినప్పటికీ సఫలీకృతం కాలేదని పాఠశాల హెడ్ మాస్టర్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు.పాఠశాలకు పిల్లల హాజరు తక్కువగా ఉందని, రెగ్యులర్ గా పాఠశాలకు వచ్చేలా చూడాలని,పిల్లలను మానిటర్ చేయాలని కలెక్టర్ సూచించారు.మత్తు పదార్థాలకు బానిస పడిన పిల్లలకు వెంటనే కౌన్సెలింగ్ ఇవ్వాలని,ఇది సులువు కానప్పటికీ టీచర్లు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.మత్తుకు బానిసైనా విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని,మన పిల్లలుగా భావించి ఓపికతో పిల్లలను బాగు చేయాలని,వారికి మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను వివరించాలని, క్రీడలు,చదువులో వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు.పాఠశాలలో డైనింగ్ హాల్ లేకపోవడం,ప్లే గ్రౌండ్ లేకపోవడంతో ప్రత్యామ్నాయ ప్రదేశానికి ఆలోచన చేయాలన్నారు.పాత డిఆర్డీవో కార్యాలయ భవనాలను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.భవనాల సద్వినియోగం చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ,ఏఎంఓ రవి,పాఠశాల హెచ్ఎం లక్ష్మి, ఉపాధ్యాయులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి కానుకగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ....




**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
ఏపీలో సూపర్-6 హామీల అమలులో భాగంగా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీపం-2 పథకంగా వ్యవహరిస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి తొలివిడతగా జగ్గయ్యపేట పట్టణం చిల్లకల్లు రోడ్డులో గల HP గ్యాస్ కంపెనీ వద్ద ఉచిత గ్యాస్ సిలిండర్ ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అర్హులందరికీ ఉచిత గ్యాస్ సిలిండర్లను నెట్టెం శ్రీ రఘురామ్ , శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అందజేశారు.

**-ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ.**
పేద ప్రజలకు కొండంత అండగా, సంక్షేమ పథకాలకు ఆద్యుడిగా అన్న ఎన్టీఆర్ నిలిస్తే ఆయన బాటలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పయనిస్తూ ఆంధ్రప్రదేశ్ ని పేదరికం లేని రాష్ట్రంగా నిలిపేందుకు అహర్నిశలూ శ్రమిస్తున్నారు అన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం సంక్షేమానికి, మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వస్తోందన్నారు. మహిళా సాధికారతతోనే అభివృద్ధి సాధ్యమని భావించిన చంద్రబాబు డ్వాక్రా సంఘాలు, మహిళల పేరుమీద ఇళ్లపట్టాలు, ఇంటి నిర్మాణం, భూమి కొనుగోలు వంటి ఎన్నో పథకాలు ఆచరణాత్మకంగా అమలు చేసి చూపించారన్నారు. మహిళా శక్తిని మహాశక్తిగా చేయాలని, పేదవారిని ధనికులుగా చేయాలనే దృఢ సంకల్పంతో 2024 ఎన్నికల వేళ సూపర్ సిక్స్ పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. అధికారం చేపట్టగానే ఒక్కో పథకం అమలుకు కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. ఎన్డీఏ



కూటమి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన కీలక హామీల్లో ఒకటి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకం అన్నారు. కట్టెల పొయ్యితో తన తల్లి పడ్డ కష్టం మరే మహిళకు రాకూడదని ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు 'దీపం' పథకం ప్రవేశ పెట్టి 65 లక్షల గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేశారన్నారు. నేడు వంటింటిపై భారం తగ్గించడంలో ముందడుగుగా మూడు ఉచిత సిలిండర్లు ఇవ్వబోతున్నారన్నారు. మూడు ఉచిత సిలిండర్లు పంపిణీతో పేద ప్రజల ఇళ్లల్లో అసలయిన దీపావళి వెలుగులు నింపబోతున్నారు. పేదల జీవన ప్రామాణాలు పెంచడమే కాకుండా ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా నిలబెట్టాలి అనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఎక్కడా లోటుపాట్లకు తావులేకుండా, ఎక్కడా ఇబ్బంది లేకుండా పగడ్బందీగా పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం విధి విధానాలు రూపొందించిందన్నారు. అక్టోబర్ 31వ తేదీ నుంచి ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్ల పథకం అమల్లోకి తెస్తున్నారన్నారు. ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ ను పూర్తి ఉచితంగా పొందవచ్చునన్నారు. గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకుని డెలివరీ పొందిన 48 గంటల్లో డి.బి.టి. ద్వారా లబ్దిదారుల బ్యాంక్ అకౌంట్ లో నేరుగా జమ అవుతుంది అని అన్నారు. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ ధర రూ. 894.92 గా ఉండగా ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లతో ఒక్కో కుటుంబానికి రూ. 2684 లబ్ది జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని 1కోటి 47 లక్షల తెల్ల రేషన్ కార్డు కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ది చేకూరనుంది. ఇందుకు గాను రూ. 2684 కోట్ల ఆర్థిక భారం కూటమి ప్రభుత్వం భరించనుంది అని అన్నారు. ఆర్థిక సమస్యలు ఉన్నా ప్రభుత్వం ఏర్పడిన 4 నెలల్లోనే ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని అమలు చేయడం మహిళా సంక్షేమం, గౌరవం, భద్రత, ఎదుగుదల పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి ని తెలియచేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగాపురం రాఘవేంద్రరావు, ముల్లంగి రామకృష్ణారెడ్డి, కొఠారు సత్యనారాయణ ప్రసాద్, నూకల కుమార్ రాజా, మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, కట్టా వెంకట నరసింహారావు, గింజుపల్లి రమేష్, కానూరి కిషోర్, గడ్డం హుస్సేన్, ధూళిపాళ్ల లక్ష్మణరావు, కన్నెబోయిన రామలక్ష్మి, గొట్టే నాగరాజు, నకిరకంటి వెంకట్, పూసల పుల్లారావు, దువ్వాల రామకృష్ణ, మీసాల చిట్టిబాబు, నోముల రఘు, కాకులపాటి కృష్ణమోహన్, నూకల బాలకృష్ణ, ప్రకాష్, కళ్యాణం సూర్యప్రకాశ్, చిలుకూరి కార్తీక్, పసుమర్తి మహేష్, నాయిని రజిని, పితాని శ్రీనాథ్ మరియు జనసేన నాయకులు షౌకత్ అలీ, ఈమని కిషోర్, మోసిన్ మరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణీ

**-చెన్నరావుపేట పాక్స్ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి తల్లితండ్రులు తొగరు విజయ గోవర్ధన్ రెడ్డి జ్ఞాపకార్థంగా అంజేత...**
**-ముఖ్య అతిథిగా హాజరై అందజేసిన...**
**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి**



**తరంగాలు న్యూస్/ చెన్నారావుపేట:**
68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో అండర్ -14,17విభాగాలలో బాల బాలికలకు కబడ్డీ,కోకో,వాలీబాల్ ఆటలను వరంగల్ హెడ్ క్వార్టర్ లోని ఓసిటీ గ్రౌండ్లో నవంబర్ 5,6 వ తారీకులలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా చెన్నారావుపేట, నెక్కొండ మండలాల జోన్లకు సంబంధించి 144 మంది ఆటల పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆశీస్సులతో చెన్నరావుపేట పాక్స్ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి తల్లిదండ్రులు తొగరు విజయ గోవర్ధన్ రెడ్డి ల జ్ఞాపకార్థంగా క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వీ.స్వప్న,కె. సుధాకర్ జి. బిక్షపతి, కె. నర్సింహా రాములు,జి. వెంకన్న,జి.టాకూర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐసెట్ కన్వీనర్ కాకతీయ యూనివర్సిటీ కంట్రోలర్ నరసింహా చారి పైన నిరాధారణమైన ఆరోపణలుసరికావు

**-బీసీ అధికారులపైన కుట్రలు చేస్తే సహించేది లేదు. లింగంగౌడ్**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
బీసీ అధికారుల పైన కావాలనే కొందరు కుట్రలు చేస్తున్నారని అలాంటి వాటిని సహించేది లేదని బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ ఐసెట్ కన్వీనర్ మరియు కాకతీయ యూనివర్సిటీ కంట్రోలర్ అయినటువంటి నరసింహచారి పైన కొంతమంది కావాలనే బురదజల్లే ప్రయత్నం చేస్తు అప్రదిష్టపాలు చేయాలనీ చూస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన తప్పుడు ప్రచారాలను ఖండిస్తూ ఉన్నత విద్యా మండలి కి వినతి పత్రం సమర్పించారు. ఐసెట్లో ఎలాంటి అవినీతి అక్రమాలు,కుంభకోణాలు జరగకున్నా కావాలనే కొందరు బీసీ అధికారులపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు ఇలాంటి విష ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని అన్నారు. గతంలో మరియు ఇప్పుడు ఐసెట్ కు భిన్నంగా ప్రస్తుత కన్వీనర్ ఏమైనా చెల్లింపులు చెస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి గానీ నీతిగా, నిజాయితీగా అతని సర్వీస్ లో ఏలాంటి మచ్చలేకుండా అంకిత భావంతో,నిబద్ధతతో పనిచేస్తున్నటువంటి బీసీలపై తప్పుడు ప్రచారం తగదని అన్నారు.

# ఐద్వా ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ టూ టౌన్ లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో చిన్నారులు మరియు మహిళలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. చిన్నారులను కాపాడుకుందాం మహిళలకు రక్షణ కల్పిద్దాం అనే నినాదంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా టూ టౌన్ కార్యదర్శి పాడూరు గోవర్ధన మాట్లాడుతూ, దేశంలో మహిళలు మరియు చిన్నారులపై జరుగుతున్న దాడులు ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. ఈ విపత్కర పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలమవుతున్నాయని ఆమె ఆరోపించారు. ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నారులకు మరియు మహిళలకు రక్షణ భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని పాడూరు గోవర్ధన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్ళు జానకి, మాధవి, శైలజ, నిర్మల, రేణుక, శ్రీలత, సుజాత, ఫణి, మార్గవి మరియు శిల్ప తదితరులు పాల్గొన్నారు.

# నేడే రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలు ప్రారంభం..



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
ఎస్ జీ ఎఫ్ 68వ,రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్,వూషూ క్రీడా పోటీలు నేడు కేసముద్రం స్టేషన్ లోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ప్రారంభం కానున్నాయి. అండర్ 17,19 వయసుగల బాలబాలికల విభాగంలో ఉమ్మడి పది జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొననున్నారు. శనివారం సాయంత్రం ప్రారంభం కానున్న ఈ క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా,మండల ప్రజలు,యువకులు,క్రీడాకారులు,క్రీడాభిమానులు హాజరై విజయవంతం చేయాలని కార్యనిర్వహకులు,ప్రధానోపాధ్యాయులు బందెల రాజు,బండారు నరేందర్,కొమ్ము రాజేందర్,కొప్పుల శంకర్,చెడుపల్లి ఐలయ్య,నాగనబోయిన వెంకటేశ్వర్లు,ముదిగిరి సదయ్య, సింగారపు ఉపేందర్ తదితరులు కోరారు.

# సత్తుపల్లి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన మధిర,సత్తుపల్లి డిటీ లు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం సత్తుపల్లి :**
శుక్రవారం సత్తుపల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన జిల్లా పౌర సరఫరాల అధికారి, సత్తుపల్లి, మధిర,ఖమ్మం డిటి లు సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు విజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే సమీక్షా సమావేశంలో ఐకెపి సెంటర్ ధాన్యం కొనుగోలు వద్ద గన్ని లేక చాలా రైతులు ఇబ్బంది గురవుతున్నారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా పౌరసరపాల అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలను సైతం వదలని దొంగలు

**-వర్ధన్నపేటలో దొంగల భీభత్సం**




**తరంగాలు ప్రతినిధి /వర్ధన్నపేట:**
దుకాణాలు, ఇళ్లలో చోరీలకు పాల్పడడమే కాకుండా దేవాలయాలను సైతం దొంగలు వదలకుండా చోరీలకు పాల్పడుతున్నారు. వర్ధన్నపేట పట్టణంలోని కోనారెడ్డీ చెరువు వద్ద ఉన్న దుర్గమ్మ ఆలయం, పెద్దమ్మ ఆలయాల్లో దొంగలు గురువారం అర్ధరాత్రి బీభత్సం సృష్టించారు. హుండీలను ఎత్తుకెళ్లి పగులకొట్టి నగదు తీసుకోవడంతో పాటు అమ్మవారి మెడలో ఉన్న పుస్తెలతాడు, ముక్కుపుడకను దొంగిలించారు. అదేవిధంగా కోనారెడ్డి చెరువు సమీపంలో ఉన్న ఓ రైస్ మిల్లు వద్ద ఉన్న డబ్బా దుకాణంలో సైతం చోరీ చేశారు. విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ఘటనా స్థలాన్ని పరిశీలించి,విచారణ జరిపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐలు చందర్ నాయక్,రాజు లు తెలిపారు.

# ఘనంగా జరిగిన దివంగత ప్రధాని ఇందిరాగాంధీ 40 వర్ధంతి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఉక్కుమహిళ దివంగత ప్రధాని భారతరత్న ఇందిరాగాంధీ 40 వ వర్ధంతి పురస్కరించుకొని కూసుమంచి మండల కేంద్రంలోని మినీ గాంధీ భవన్ లో జరిగిన వర్ధంతి కార్యక్రమం లో పాల్గొని దివంగత నేత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ హఫీజుద్దీన్,పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్,యడవల్లి రాంరెడ్డి,మాజీ సర్పంచ్ చెన్న మోహన్,మాజీ ఎం.పి.టి.సి మాదాసు ఉపేందర్,రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బెల్లంకొండ శరత్,భారీ వీరభద్రం,గుండా దామోదర్ రెడ్డి,బెల్లంకొండ వెంకన్న ,బానోత్ పిర్యా నాయక్,రేలా ప్రదీప్ రెడ్డి,గుండా భూపాల్ రెడ్డి,సాజీద్ పాషా,బండారుపల్లి శ్రీను,లింగారెడ్డి,బుచ్చి రెడ్డి,అంతోటి వెంకన్న,తంగేళ్ళ చంద్రయ్య,చెన్ను వెంకట రమణ,కందుల నర్సింహారావ్,వెంకన్న,రాజు,షేక్ మీరా,అద్దంకి కోటయ్య వద్యా సైదా నాయక్ దామల్ల పాపారావ్,కన్నెబోయిన నాగేశ్వరరావు,షేక్ మీరా సాహెబ్(లాడెన్) జరుపుల సెట్రామ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ దిన పత్రిక తరంగాలు RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

## పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం

**-జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను**



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో:** పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం జరుపుకుంటున్నామని జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు.ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణం అప్సర థియేటర్ రోడ్డు, బస్ స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు నివాళులర్పించే కార్యక్రమం నందు జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ముఖ్య అతిథిగా పాల్గొని జనసేన నాయకులు కార్యకర్తలతో కలిసి అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూ తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ దేశంలో ఒక ప్రత్యేక స్థానం పొందింది. మాట్లాడే భాషా ఆధారంగా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కోసం పోరాటం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆలోచన ఫలితంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది.ఆంధ్రప్రదేశ్ కు మద్రాసు రాష్ట్ర రాజధానిగా ఉన్న సమయంలో తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలనే దీక్షతో అమరజీవి పొట్టిశ్రీరాములు 50 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు త్యాగంచేయడంతో దాని ఫలితంగానే తెలుగు మాట్లాడే ఆంధ్ర రాష్ట్రాన్ని నాడు ప్రత్యేక రాష్ట్రంగా కేంద్రం ప్రకటించింది. అమరజీవి పొట్టి శ్రీరాములు ఎప్పటికీ ఆంధ్ర రాష్ట్ర ప్రజల మనసులలో చిర స్థాయిగా గుర్తుండిపోయే మహోన్నత వ్యక్తి అని, ఆయన త్యాగానికి జ్ఞాపకార్థంగా రాష్ట్రములోని నెల్లూరు జిల్లాకు ఆయన పేరు పెట్టినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు, నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-దేశంలో తొలి సారి సమగ్ర కుల సర్వే జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది**

**-నవంబర్ 6 తేది నుంచి కుల గణన**

**-రాష్ట్రంలో సమగ్ర సర్వేకు అందరూ సహకరించాలి.**

**-ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**తరంగాలు /స్టేషన్ ఘనపూర్ :** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు.వేలేరు మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో, ధర్మసాగర్ మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు.రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు.ధాన్యం ఏ గ్రేడ్ 2,320,బీ గ్రేడ్ 2,300, సన్నరకానికి అదనంగా 500 బోనస్ చెల్లిస్తామన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రైతులకు 2 లక్షలు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతోందన్నారు.గత ప్రభుత్వాలు ప్రభుత్వపరంగా రావాల్సిన సబ్సిడీలను అందించలేదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 7 లక్షల కోట్లు అప్పు చేసి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాలా తీయించిందన్నారు. ఓ వైపు బీఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే,మరో వైపు సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని స్పష్టం చేశారు.దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే 23 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. డిసెంబర్ లో 31 వేల కోట్ల పంట రుణాలు మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారన్నారు.రైతులు కూడా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోవాలని కోరారు. 2 లక్షల పైన పంట రుణాలు తీసుకున్న వారికి, రెండు లక్షల వరకు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దానికి కావలసిన మార్గదర్శకాలు కూడా ప్రభుత్వం త్వరలో విడుదల చేస్తుందన్నారు.కడియం శ్రీహరి మర్క్ కనిపించే విధంగా నియోజకవర్గన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తాన్నన్నారు.ఈ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.దేశంలో ఎక్కడా కూడా కుల గణన జరగలేదని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గాలకు న్యాయం జరగాలనే అలోచనతో కుల గణన చేయాలని చారిత్రక నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. నవంబర్ 6వ తేది నుండి తెలంగాణ రాష్ట్రంలో కుల గణన జరగబోతుందని పేర్కొన్నారు.



సామాజిక, రాజకీయ,ఆర్థిక,విద్య,ఉపాది ఇలా అనేక రంగాల పై సర్వే జరుగుతుందని తెలియజేశారు.ఈ సర్వే ప్రతి ఒక్కరికి ఉపయోగపడుతుందిని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ వర్గాలకు చెందాలనే అంశాలు సర్వే ప్రకారం నిర్ధారణ చేయబడుతుందని తెలిపారు. ఈ సమగ్ర సర్వేకు అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ రాజేశ్వర్ రెడ్డి,వైస్ ఛైర్మన్ యాదకుమార్,డిసిఓ, ఎంపీడీవో, తహసిల్దార్, పిఎసిఎస్ డైరెక్టర్లు,మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా టపాసుల అమ్మకాలు...

**-బిల్లులు లేకుండా అమ్ముతున్న పట్టించుకోని అధికారులు...**

**-బాంబుల షాపులకు నిబంధనలు వర్తించవా...**

**-రేట్లను నిర్ణయించింది ఎవరు...**

**-అమ్మకాలపై పర్యవేక్షణ చేస్తుంది ఎవరు...**











**తరంగాలు /ప్రతినిధి** సామాన్య వ్యాపారాలకు ఒక రూల్, బాంబుల వ్యాపారాలకు ఒక రూల్,వరంగల్లో బాంబుల అమ్మకాలపై పర్యవేక్షణ లేని పరిస్థితి బాంబుల దుకాణాలను ఏ డిపార్ట్మెంట్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు అనేది అర్థం కాని రీతిలో ఉంది.పెద్ద పెద్ద ఫంక్షన్ హాల్లు లీజుకు తీసుకుని బాంబుల దుకాణాలు నడిపిస్తూ,కొనుగోలుపై బిల్లులు లేకుండా అమ్ముతూ అక్రమ అమ్మకాలు బాంబుల షాపుల దుకాణాల యజమానులు సిండికేట్ గా మారి కోట్ల రూపాయల దందా...కొనుగోలు చేసిన ప్రజలకు బిల్లులు ఇవ్వకుండా తెల్ల కాగితం మీద రాసివ్వడం ఎంతవరకు కరెక్ట్...బిల్లులు ఉండవు,తెలిసిన వాళ్లకు 90% డిస్కౌంట్, సామాన్యులకు 50% డిస్కౌంట్ పేరుతో వారికి నచ్చినట్లు అమ్మకాలు జరుపుతున్న పట్టించుకోని అధికారులు,పోలీసులు దాడులు చేసి అక్రమంగా నిల్వ ఉంచిన బాణ సంచాలను గతంలో పట్టుకోవడం జరిగింది,బయటపడనివి చాలానే ఉన్నట్లు అనిపిస్తోంది.పోలీస్ పర్మిషన్ ఉంటే సరిపోతుందా...జరుపుతున్న అమ్మకాలపై బిల్స్ లేవు,పర్యవేక్షించే బాధ్యతను ఏ డిపార్ట్మెంట్ తీసుకుంది,చిరు వ్యాపారులు జరిపే అమ్మకాలను తనిఖీ చేసే అధికారులు..,ఈ బాంబుల అక్రమ అమ్మకాలపై ఎందుకు మౌనంగా ఉన్నారో ప్రజలకు తెలియజేయాలి పర్యవేక్షణ లేకుండా బాంబుల అమ్మకాలు కొనసాగించడం ఎంతవరకు సమంజసం అనేది ప్రజల ప్రశ్న, ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు అవుతారు...వరంగల్ లో బాంబుల వ్యాపారంతో ప్రతి ఏటా "నాలుగు రోజుల్లో కోట్ల రూపాయల" అక్రమ వ్యాపారం..,ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న పట్టించుకోని స్థానిక అధికారులు

**వరంగల్ జిల్లా కలెక్టర్ కు నగర ప్రజల విజ్ఞప్తి:-**

ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ,తమకు ఇష్టమైన రేట్లలో అమ్మకాలు జరుపుతున్న బాంబు షాపులపై వరంగల్ జిల్లా కలెక్టర్ స్పందించి,సంబంధిత అధికారులను పంపి దుకాణాల అక్రమ అమ్మకాలపై పర్యవేక్షణ చేసేలా చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు.

## సైనిక సంక్షేమ భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-నిర్మాణ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** సైనిక సంక్షేమ భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచి,భవనాన్ని అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం కలెక్టర్ జిల్లా సైనిక సంక్షేమ అధికారి కార్యాలయం సందర్శించి,భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు.భవనంలోని ప్రతి అంతస్తు కలియ తిరిగి పూర్తయిన పనులు,మిగులు పనుల గురించి అడిగి తెలుసుకున్నారు.లిఫ్ట్ సామర్థ్యం,పనులన్ని ఎప్పటిలోగా పూర్తి చేసేది అధికారులను అడిగి తెలుసుకున్నారు.భవన ప్రవేశం రెండు వైపులా వుండేలా చర్యలు తీసుకోవాలని,భవనం పైన చిన్న చిన్న కార్యక్రమాలు జరుపుకునేలా తీర్చిదిద్దాలని కలెక్టర్ అన్నారు. మొదటి,రెండు అంతస్తులో చిన్న చిన్న పనులు వెంటనే పూర్తి చేసి అప్పగించాలన్నారు. అధికారులు పనుల పురోగతిపై పర్యవేక్షణ చేయాలన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా సైనిక సంక్షేమ అధికారి చంద్రశేఖర్,అధికారులు తదితరులు ఉన్నారు.

# ఆటో డ్రైవర్ల సంక్షేమానికి చర్యలు

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-డ్రైవర్లకు 5 లక్షల భీమా కల్పనకు కృషి**





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ప్రభుత్వం తరఫున అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం కలెక్టర్, పాత డిఆర్డీఏ కార్యాలయ సందర్శన సందర్భంగా కార్యాలయ ఆవరణలో ఉన్న ఆటో డ్రైవర్ల వద్ద ఆగి,వారితో ఆర్థిక స్థితిగతులు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఆటో డ్రైవర్లతో వారు ఎక్కడి నుండి ఎక్కడికి ఆటో నడిపేది, స్వంత లేదా కిరాయి ఆటో,రోజువారి సంపాదన, పిల్లలు ఏం చదువుతున్నది,ఎక్కడ చదువుతున్నది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... గుర్తించిన ఆటో అడ్డాల వద్ద అవకాశం ఉన్న చోట కార్పోరేషన్ ద్వారా టాయిలెట్ల నిర్మాణం చేస్తామని అన్నారు. ఖమ్మం నగరంలో ఆటో డ్రైవర్లకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని కలెక్టర్ అన్నారు. నగరంలోని ఆటో డ్రైవర్లకు 5 లక్షల రూపాయల భీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని, డ్రైవర్ మరణించినా, ప్రమాదం బారిన పడిన, వైకల్యం వచ్చిన ఈ భీమా ఉపయోగపడుతుందని, దీని కోసం డ్రైవర్లు ప్రతి సంవత్సరం 500 రూపాయల వరకు చెల్లించాలని, దీనితో ప్రతి ఆటో డ్రైవర్ కు భీమా సౌకర్యం ఉండే విధంగా చర్యలు చేపడతామని అన్నారు.ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం తరపున ఎటువంటి సంక్షేమ పథకాలు వర్తిస్తాయి, వాటిని ఎలా పొందాలి, ఆరోగ్య సమస్యలు వస్తే ఆరోగ్య శ్రీ,ఆయుష్మాన్ భారత్, సీఎం సహాయ నిధి మొదలగు పథకాలను ఎలా వినియోగించుకోవాలి అనే అంశంపై అధికారులు అవగాహన కల్పిస్తారని కలెక్టర్ అన్నారు.ఒక కాలు లేని దారేడు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కొల్లు శ్రీనివాస రెడ్డిని కృత్రిమ కాలు గురించి అడిగారు. బరువు ఎక్కువగా ఉండడంతో కృత్రిమ కాలు అమర్చుకోలేదని తెలుపగా,కలెక్టర్ వివరాలు తెలుసుకొని, తేలికైన కృత్రిమ కాలు అమర్చుకోవాలన్నారు. ఆటో గేర్లు,నడిపే విధానం గురించి కలెక్టర్ ఆటోలో కూర్చొని పరిశీలించారు ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని,ఒకసారి ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించాలని,పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని కలెక్టర్ కోరారు.జిల్లా మంత్రితో సమన్వయం చేసుకుంటూ రాబోయే రోజులలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు కృషి చేస్తామని అన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:** రేకుల తండా లో బుధవారం రోజు బానోత్ బాలు తల్లి మరణించిగా విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని దన్నసరి పిఏసిస్ డైరెక్టర్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి శ్రీవాణి రవీందర్ రెడ్డి పరామర్శించారు.అలాగే వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు.వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండదండలుగా ఉంటానని భరోసాని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తండావాసులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు అందరూ సహకరించాలి

-ఎన్యుమరేటర్లకు ఒకరోజు శిక్షణ

-నల్లబెల్లి ఎంపీడీవో జి నరసింహమూర్తి, తహసిల్దార్ ముప్పు కృష్ణ...





**తరంగాలు /నల్లబెల్లి:** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిమిత్తం మీ ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్ కి సహకరించి, సర్వేను విజయవంతం చేయాలని నల్లబెల్లి ఎంపీడీవో జి నరసింహమూర్తి, తహసిల్దార్ ముప్పు కృష్ణ మండల ప్రజలను కోరారు.శుక్రవారం నల్లబెల్లి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో నరసింహా మూర్తి, తహసిల్దార్ ముప్పు కృష్ణ ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సామాజిక,ఆర్థిక,విద్య, ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ) ఎన్యూమరేటర్ల కు మార్గదర్శకాలు అంశంపై ఒక్కరోజు శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు ఎన్యూమరేటర్లకు పంచాయతీ కార్యదర్శులు, గ్రామైక్య సంఘాల సభ్యులను, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లను,ఆశా వర్కర్లను, అంగన్వాడి టీచర్లను, గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ల ను ఎంపిక చేసి ఈ సర్వేపై శిక్షణ తో పాటు అవగాహన కల్పించడం జరిగింది.అదేవిధంగా ప్రతి ఇంటింటి కుటుంబ సర్వే చేసే అధికారి రోజుకు కేవలం 15 కుటుంబాలకు సంబంధించిన సర్వే చేయాల్సి ఉంటుందన్నారు.ఈ సర్వే సైతం పారదర్శకంగా ఉండే విధంగా చేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు,వివోలు,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు,ఆశా వర్కర్లు ,మల్టీపర్పస్ వర్కర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు,ఐకెపి ఎపిఎం ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్ తదితరులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ పోటీలో ప్రతిభ చాటిన క్రీడాకారిణి ని అభినందించిన పోలీస్ కమిషనర్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఇటీవల ఆచార్య నాగార్జున యూనివర్సిటీ(గుంటూరు)లో జరిగిన 35వ సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో మిడ్‌లే రిలేలో పాల్గొని 3వ స్థానం సాధించి సత్తా చాటిన ఖమ్మం యూనిట్ హెూంగార్డు రహీమ్ కుమార్తె షేక్.ఆఫ్రిన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.ఖమ్మం అథ్లెటిక్స్ కోచ్ గౌస్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న షేక్.ఆఫ్రిన్ హైదరాబాదు ఉస్మానియా యూనివర్శిటీ గ్రౌండ్స్ లో జరిగిన 10వ తెలంగాణ స్టేట్ యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్, హనుమకొండ జెఎన్ స్టేడియంలో జరిగిన 10 వ తెలంగాణ రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్. కరీంనగర్ ప్రాంతీయ హస్టల్ లో జరిగిన 9వ తెలంగాణ రాష్ట్ర సౌత్ జోన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ 200,400 మీటర్లలో ట్రిబుల్ జంప్ అథ్లెటిక్స్ క్రీడ పోటీలలో పాల్గొని ప్రతిభ చాటి పతాకాలను సాధించారు.కార్యక్రమంలో అర్ ఐ సురేష్ పాల్గొన్నారు.

# లారీ డ్రైవర్ పై ట్రాంజెండర్స్ దాడి

-ట్రాంజెండర్లు కౌన్సిలింగ్ ఇచ్చిన మధిర ఎస్సై సంధ్య



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం మధిర :** గురువారం రాత్రి రాజెండర్స్ ఓ లారీ డ్రైవర్ పై దాడి చేశారు. దాడి చేసినవారు ఎవరని తెలుసుకుని వారిని పోలీస్ స్టేషన్ కి పిలిపించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇలాంటి ఘటన మరొకసారి జరిగితే కఠినమైన చర్యలు తీసుకుంటామని వారికి వార్నింగ్ ఇచ్చారు.

# ఈనెల 3న 20 వేల మందితో ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన వనసమారాధన





-కుల,మత,రాజకీయాలకు అతీతంగా ఆత్మీయ సమ్మేళనం

-పాత్రికేయుల సమావేశంలో టీజీఇ జేఏసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు వెల్లడి

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ప్రభుత్వ సంక్షేమ ఫలాలనుప్రజల వద్దకు చేర్చేందుకు నిత్యం పని ఒత్తిడితో ఉండే ఉద్యోగులలో మానసిక ఒత్తిడిని తగ్గించి, ఉత్సాహాన్ని మరియు ఐక్యతను పెంచేందుకు ఈనెల 3న(ఆదివారం)తెలంగాణ ఉద్యోగుల, గెజిటెడ్ ఆఫీసర్స్,ఉపాధ్యాయులు, కార్మికులు,పెన్షనర్స్ మొత్తం 20 వేల మంది ఉద్యోగ కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనంతో పాటు వనసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టీజీఇ జేఏసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు.శుక్రవారం గొల్లగూడెం రోడ్డులోని చెరుకూరి మామిడి తోటలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కార్యక్రమ వివరాలు వెల్లడించారు.శుక్రవారం ఖమ్మం నగరంలోని చెరుకూరి వారి మామిడి తోటలో ఉపాధ్యాయ సంఘం ఎస్టీ ఎఫ్ రాష్ట్ర నాయకులు దేవరకొండ సైదులు,నాగిరెడ్డి, టీజీఓ జిల్లా అధ్యక్షులు కాస్తాల సత్యనారాయణ,కార్యదర్శి వేలాద్రి, టి ఎన్ జి ఓస్ నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్,కొణిదెన శ్రీనివాస్,జడ్ ఎస్ జయపాల్,ఇతర జె ఏ సి,భాగస్వామ్య ఉద్యోగుల సంఘ నాయకులతో కలిసి ఏలూరి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సైతం హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.206 సంఘాలతో జేఏసీ ఏవిధంగా ఏర్పడిందో,అదేవిధంగా పూర్వ వైభవం తేవడానికి ఈ ప్రయత్నం అన్నారు.ఉద్యోగులలో మానసిక ఉల్లాసాన్ని పెంచేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ముఖ్యంగా ఉద్యోగుల ఐక్యతను చాటిచెప్పే లక్ష్యంతో కుల,మతాలకు, రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసామన్నారు.దీనికి జిల్లాకు చెందిన రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు,రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లతోపాటుగా జిల్లాకు ఎంపీలు, ఎమ్మెల్యేలు,రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మెన్లు, ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ మేయర్,జిల్లా కలెక్టర్,పోలీస్ కమీషనర్ ను ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించామని వివరించారు.అలాగే ఎంపిక చేసిన కొందరికి సన్మాన కార్యక్రమం ఉంటుందని అన్నారు.కుల,మత,రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగే ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కు ఉద్యోగుల కుటుంబ సంభ్యులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.వన సమరాధనకు ఉద్యోగుల కుటుంబాలకు వచ్చే వీలుగా ఖమ్మం నగరంలోని ఆరు సెంటర్ల నుంచి ప్రత్యేకంగా బస్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కొత్త ప్రభుత్వం ఏర్పాటుతో ఉద్యోగులకు నమ్మకం పెరిగిందన్నారు. అపరిష్కృతంగా ఉన్న ఐదు డీఏ లలో,ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఒక్క డీఏ ను మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఏర్పాటు తర్వాత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీష్ ఉద్యోగుల 53 డిమాండ్లను ప్రభుత్వం ముందుంచి,పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# తప్పిదాలకు తావులేకుండా పక్కాగా ఇంటింటి సర్వే నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-ఇంటింటి సర్వే సన్నద్ధతపై నియోజకవర్గ బాధ్యులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక,ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ,కుల వివరాల సేకరణకై ప్రభుత్వం ఈ నెల 6 వ తేదీ నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లాలో పక్కాగా నిర్వహించేలా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి నియోజకవర్గ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఆయా నివాస ప్రాంతాలలో ఇళ్ల జాబితాల రూపకల్పన త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.సర్వేకు కావాల్సిన ఎన్యుమరేటర్ల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.సర్వేకు సంబంధించి బ్యాగులు, స్టేషనరీ సామాగ్రి సేకరణ వెంటనే పూర్తి చేయాలన్నారు. ఏ ఒక్క నివాస గృహం సైతం మినహాయించబడకుండా పక్కా పరిశీలనతో హౌస్ లిస్టింగ్ చేయాలని, ఎలాంటి గందరగోళానికి తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ముఖ్యంగా మున్సిపల్ పట్టణాల పరిధిలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. సర్వే కోసం ఎన్యుమరేషన్ బ్లాక్ లోని ప్రతి ఇంటికి క్రమానుగత సంఖ్యను కేటాయించాలని, ఇళ్ల జాబితా పక్కాగా రూపొందితే సర్వే సమగ్రంగా చేపట్టబడుతుందని అన్నారు. నిర్దేశిత సర్వే ప్రణాళికను అనుసరిస్తూ మూడు రోజుల్లోపు హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.ఎక్కడ కూడా డూప్లికేషన్ లేకుండా హౌస్ లిస్టింగ్ చేయాలని,ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ.తప్పకుండా పాటిస్తూ జిల్లాలో సర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ నెల 6వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఇంటింటి సమగ్ర సర్వే ప్రక్రియపై ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. శిక్షణకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. డాటా నమోదుకు ఆపరేటర్లను సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రక్రియలో తప్పిదాలు జరగకుండా పర్యవేక్షణ అధికారులు అన్ని స్థాయిల్లో సూపర్ చెక్ చేపట్టాలని కలెక్టర్ అన్నారు.ఈ సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ,ముఖ్య ప్రణాళిక అధికారి ఏ.శ్రీనివాస్, డిప్యూటీ జెడ్పి సిఇఓ నాగలక్ష్మి,ఆర్డీవోలు నర్సింహారావు,రాజేందర్,జిల్లా వైద్య శాఖ అధికారి సోమశేఖరశర్మ, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సదస్సును విజయవంతం చేయాలి

**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** కేసముద్రం మండలం అంబేద్కర్ సెంటర్లో నవంబర్ 5,6,7తేదీలలో కమ్యూనిస్టు కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశాల సందర్భంగా నవంబర్ 7వ తేదీన ప్రస్తుత రాజకీయపరిస్థితులు- మతోన్మాదఫాసిస్టు, కార్పొరేట్ శక్తులప్రమాదం -వామపక్ష కమ్యూనిస్టు శక్తుల కర్తవ్యం అనే అంశంపై జాతీయ సెమినార్ హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కలదు.వీటిని విజయవంతం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎం సిపిఐయు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ అక్టోబర్ విప్లవ వార్షికోత్సవ సందర్భంగా నవంబర్ 5, 6 ,7 తేదీలలో మూడు రోజులపాటు ఎం సి పి ఐ యు ఆర్ఎంపిఐ ల సంయుక్త ఆధ్వర్యంలోఏర్పడిన కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ (సీసీసీ) సమావేశాలను హైదరాబాద్ బాగ్ లింగంపల్లి లో ఓంకార్ భవన్ లో నిర్వహిస్తున్నారని ఆయన తెలియజేశారు.నవంబర్



ఏడవ తేదీన జరిగే జాతీయ సదస్సుకు ఆర్ఎంపిఐ చైర్మన్ కే గంగాధరన్ ఆర్ఎంపీఐ ప్రధాన కార్యదర్శి మంగత్ రామ్ పాస్లా ఎం సి పి ఐ యు ఆల్ ఇండియా కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్, ఎం సిపిఐయు పోలిట్ బ్యూరో సభ్యులు కిరణ్ జిత్ సింగ్ షేకాన్, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ప్రధాన కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు,అరుణోదయ సంస్కృతిక సమాఖ్య గౌరవ అధ్యక్షురాలు విమలక్క, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ సభ్యులు వేములపల్లి వెంకట్రామయ్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు గుర్రం విజయ్ కుమార్ ,సిపిఐ ఎంఎల్ కేంద్ర కమిటీ సభ్యులు జె.జానకి రాములు,ఎస్ యు సి ఐ(సి) నాయకులుగోవిందా రాజులు తదితరులు పాల్గొంటున్నారన్నారు. ఈ యొక్క జాతీయ సదస్సును విజయవంతం చేయుటకు వామపక్ష మేధావులు, విద్యావంతులు ప్రజాతంత్ర వాదులు యువత, విద్యార్థి,రైతు,కార్మిక సకల వర్గాలు పెద్ద సంఖ్యలో హాజరై జాతీయ సదస్సును జయప్రదం చేయాలని కంచ వెంకన్న విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సీతారాములు దారావతు రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# పిల్లల సంరక్షణకు పక్కా చర్యలు తీసుకోవాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ**
**-విద్యా సంస్థల్లో యాంటీ డ్రగ్ కమిటీల ఏర్పాటు**
**-పిల్లల సంరక్షణపై తీసుకుంటున్న చర్యలను సమీక్షించిన అదనపు కలెక్టర్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** పిల్లల సంరక్షణకు పక్కా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పిల్లల సంరక్షణపై తీసుకుంటున్న చర్యల గురించి సంబంధించిన అధికారులతో సమీక్షించారు.జిల్లాలో పిల్లల సంరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలను ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్షిస్తున్నట్లు,గత 3 నెలలుగా తీసుకున్న చర్యల వివరాల నివేదికను అధికారులు వివరించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ మాట్లాడుతూ...జిల్లాలోని విద్యా సంస్థలలో మత్తు పదార్థాలకు బానిస కావడం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ప్రతి విద్యా సంస్థలో డ్రగ్స్ నిర్మూలన కోసం విద్యాశాఖ,సంక్షేమ శాఖ,వైద్యశాఖ,పోలీస్ శాఖల ఆధ్వర్యంలో యాంటి డ్రగ్ యాక్షన్ కమిటీలు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఫోక్సో కేసుల వివరాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పోక్సో కేసుల ఫైలింగ్,వైద్యుల నివేదికల సేకరణ పక్కాగా జరగాలని అన్నారు.జిల్లాలోని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలకు చిన్నారి కార్యక్రమ అమలుపై సర్కులర్ జారీ చేయాలని విద్యాశాఖ అధికారికి అదనపు కలెక్టర్ సూచించారు.జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు పనిచేస్తే వారిని గుర్తించి వెంటనే పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. బాల్య వివాహాల నివారణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలనీ అన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె.రాంగోపాల్ రెడ్డి,జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జి.జ్యోతి, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ కెవిబి.రెడ్డి,స్కోప్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ప్రసాద్, జాగృతి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ ఆశయాల సాధనకై
# ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలి

**-రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఉమ్మడి ఖమ్మం జిల్లా :** భారత ప్రధానిగా ఇందిరా గాంధీ చేపట్టిన సంక్షేమ పథకాలు,ఆశయాల సాధనకై ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలనీ రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.పేద,బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన భారత మాజీ ప్రధాని,భారతరత్న,దివంగతః ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.గురువారం స్థానిక అయ్యప్పనగర్ లో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.సమావేశం నిర్వహించి దేశానికి ఆమె చేసిన అభివృద్ధిని కొనియాడారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పేదరికం నిర్మూలన,హరిత విప్లవానికి నిరంతరం శ్రమించిన ఉక్కుమహిళ ఇందిరా గాంధీ అని కొనియాడారు.గరీబీ హటావో నినాదంతో పేదరికాన్ని,అంటరానితనాన్ని రూపుమాపడానికి అహర్నిశలు పాటుపడిన మహోన్నతవ్యక్తి అని కొత్వాల అన్నారు.ఇందిరా గాంధీ ఆశయాలకను గుణంగా తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కొత్వాల పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న,సొసైటీ డైరెక్టర్ కనగాల నారాయణ,అడ్వకేట్ తుమ్మల శివారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, కాల్వ భాస్కర్ రావు, చింతా నాగరాజు, వై.వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి,వాసుమల్ల సుందర్ రావు,ఎస్ కె.చాంద్ పాషా,ధర్మసోత్ ఉపేందర్, పాబోలు నాగేశ్వరరావు,పైడిపల్లి మహేష్, కాపా శ్రీనివాసరావు, మస్నా శ్రీనివాస్,పాకలపాటి రోశయ్య చౌదరి, సందు ప్రభాకర్, యమ్మన మల్లిఖార్జున్, నక్కా నర్సింహారావు, సల్వది రత్నం,సెట్టి కమలాకర్, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల భద్రత మా బాధ్యత...

**-పేలుడు పదార్థాలు,నిషేధిత వస్తువులు తీసుకెళ్లొద్దు...**
**-రైలుబండ్లలో అనాధికారకంగా తినుబండారాలు అమ్మకూడదు...**
**-ప్రయాణికుల ఇబ్బందులు కలిగించవద్దు..**
**-నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు...**
**-ఆర్పీఎఫ్ ఎస్ఐ సుభాని**




**తరంగాలు/ మహబూబాబాద్:** మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఆర్పిఎఫ్ ఎస్ఐ సుభాని వారి సిబ్బందితో కలిసి శుక్రవారం తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, అనుమానాస్పద వస్తువులను పరిశీలించారు.జిల్లాలో ఎక్కడైనా అనుమానస్పదమైన వ్యక్తులు కనిపిస్తే పోలీసు అధికారులకు గానీ,డయల్ 100కు గానీ సమాచారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్పిఎఫ్ ఎస్సై మాట్లాడుతూ పేలుడు పదార్థాలు,నిషేధిత వస్తువులు తీసుకెళ్లొద్దని, అదేవిధంగా రైలుబండ్లలో అనాధికారకంగా తినుబండారాలు అమ్మకూడదని సూచించారు. ప్రయాణికులకు ఇబ్బందికరంగా ప్రవర్తించవద్దని హెచ్చరించారు. పేలుడు పదార్థాలు తీసుకువెళ్లకూడదని, నిబంధనలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మహబూబాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి కావున అందరూ సహకరించాలన్నారు. రైల్వే స్టేషన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు తావు లేకుండా నిత్యం ఆర్పీఎఫ్ సోదాలు నిర్వహిస్తుందని, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన తమ దృష్టికి తీసుకురావాలని ఎస్ఐ సుభాని తెలిపారు.

## ధరణి ద్వారా అక్రమాలకు పాల్పడిన
# వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**-టిఆర్ఎస్ (డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ధరణి పోర్టల్ ద్వారా అక్రమాలకు పాల్పడి భూములను కొట్టేసిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టిఆర్ఎస్( డి)వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ డిమాండ్ చేశారు.భూ లావాదేవీలు జరిపిన వారిపై ఇంటర్నల్ ఎంక్వయిరీ వేయాలి.ఎవరికి ఎక్కడెక్కడ ఎన్ని ఎకరాలు ఉన్నాయి అనే వివరాలు సేకరించాలి.ఆ భూములు వారికి ఎలా వచ్చాయి?అంతకుముందు ఆ భూములు ఎవరి పేరు మీద ఉన్నాయి? లావాదేవీలన్నీ సక్రమంగానే జరిగాయా లేక ధరణి పోర్టల్ లో ఒక్క క్లిక్ తో తమ పేరు నమోదు చేసుకున్నారా?కబ్జాలు చేశారా? బెదిరించి రాయించుకున్నారా? తప్పుడు పత్రాలు సృష్టించిన మోదు చేయించుకున్నారా అనే కోణంలో దర్యాప్తు జరగాలి.350 ఎకరాలు కొల్లగొట్టినట్లు తెలుస్తుంది.వీటి విలువ మార్కెట్లో 7 వేల కోట్ల పైనే ఉంటుంది.ఉమ్మడి ఖమ్మం జిల్లా,ఉమ్మడి నల్లగొండ జిల్లా,మహబూబ్ నగర్,రంగారెడ్డి,వరంగల్ జిల్లాలకు చెందిన ప్రముఖులు ఉన్నట్లుగా తెలుస్తుంది. వీరు ఎక్కువగా మేడ్చల్, మల్కాజ్గిరి,రంగారెడ్డి, సంగారెడ్డిలలో భూములు కొన్నట్లుగా తెలుస్తుంది. ఈ భూములు ఎకరాకు 15 కోట్ల నుండి 30 కోట్లు పలికే ప్రాంతాలలో ఉన్నట్లుగా తెలుస్తుంది. కావున వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లుగా టిఆర్ఎస్ ( డి) వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.

## తిరుమలగిరిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య .



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.** జగ్గయ్యపేట మండలం, తిరుమలగిరి గ్రామంలో స్థానిక నేతలతో కలిసి అర్హులైనటువంటి వారందరికీ ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పెన్షన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ.లి ఇది పేదల ప్రభుత్వమని ఇచ్చిన మాట ప్రకారం ఒకటో తేదీ నాటికి అర్హులందరికీ పింఛన్లు అందజేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం పింఛన్దారులకు భరోసా కల్పించలేకపోయిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్య ఇస్తుందన్నారు. ఎన్నికలు ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ప్రకారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మొత్తాన్ని పెంచారన్నారు. రానున్న కాలంలో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మరియు అధికారులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య .





**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.** ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో జమ్మి చెట్టు సెంటర్ వద్దగల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి స్థానిక నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య . మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ. తెలుగు రాష్ట్రం కోసం, ప్రజల కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన త్యాగమూర్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అన్నారు.బిపొట్టి శ్రీరాములు పోరాటం ప్రతి తెలుగు వారికి గర్వ కారణం, స్ఫూర్తిదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.** ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు వరం ఎన్టీఆర్ జిల్లా, నందిగామ పట్టణం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నెల ఒకటో తేదీనే ఇంటి వద్దకే పింఛన్లు అందజేస్తున్నారని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణం ఎనిమిదవ వార్డుల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలతో కలసి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు స్వయంగా అందజేసారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ఎన్టీఆర్ నిరుపేదలకు, నిరాశ్రయులకు ఆర్థిక భరోసా చేకూరుతుందన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాగానే పింఛను మూడు వేల నుండి నాలుగు వేలకు పెంపు చేయడం, పింఛన్లు ప్రతినెల మొదటి తారీకునే అందజేయడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు.

## సామినేని ఉదయభాను ని కలిసిన తిరువూరు నియోజకవర్గ జనసేన నాయకులు.



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, ఈ రోజు తిరువూరు నియోజకవర్గానికి చెందిన తిరువూరు నియోజకవర్గ సమన్వయకర్త మనబోలు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ని విజయవాడలోని వారి స్వగృహము నందు కలిసి తిరువూరు నియోజకవర్గానికి సంబంధించిన పార్టీ కార్యక్రమాల గురించి చర్చించుకున్నారు. అనంతరం జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను మాట్లాడుతూ జనసేన పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేద్దామని, కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి సారధ్యంలో అసలైన గ్రామ స్వరాజ్యాన్ని తీసుకువచ్చారని, ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభం అయ్యాయని. జన సైనికులు ఎవరు అధైర్య పడవద్దని అందరం సమన్వయంతో పనిచేసి పార్టీ కి మంచి పేరు తీసుకురావాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో తిరువూరు మండల ప్రెసిడెంట్ పర్స పుల్లారావు , ఏ కొండూరు మండల ప్రెసిడెంట్ లకావత్ విజయ్ , విస్సన్నపేట మండల ప్రెసిడెంట్ షేక్ యాసిన్ ,గంపలగూడెం మండల ప్రెసిడెంట్ చింతలపాటి వెంకటకృష్ణ మరియు ఇతర గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

# హొంగార్డు ఆఫీసర్ల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తాం





**-పోలీస్ శాఖలో క్రమశిక్షణ,సమయపాలన చాల ముఖ్యం**
**-హెూంగార్డు ఆఫీసర్ల ఆత్మీయ సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
పోలీసుశాఖలో విధులు నిర్వహించే హెూంగార్డు ఆఫీసర్ల సమస్యలు పరిష్కారించేందుకు కృషి చేస్తామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. శుక్రవారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ కళ్యాణ మండపంలో హెూంగార్డు ఆఫీసర్లశాఖపరమైన సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు ముఖముఖి కార్యక్రమం ఏర్పాటు చేసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హెూంగార్డు ఆఫీసర్లను ఉద్దేశించి పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...పోలీస్ శాఖలో కీలకమైన భాధ్యతలు నిర్వహిస్తున్న హెూంగార్డు ఆఫీసర్ల సమస్యలను తన పరిధిలో చేయగల సమస్యలను వెంటనే పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరంగా రావలసిన ఇతర సమస్యలపై ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కారిస్తామన్నారు. శాంతి భద్రతల సమస్య తలెత్తినప్పుడు, విధినిర్వహణలో పోలీసులకు సహాయకారిగా ఉండే హెూంగార్డు ఆఫీసర్లకు వ్యక్తిగత క్రమశిక్షణ,సమయపాలన చాల ముఖ్యమని అన్నారు. హెూంగార్డులు తన దృష్టికి తీసుకొచ్చిన హాస్పిటల్ ట్రీట్మెంట్ లో రాయితీ,కాలేజ్ ఫీజులలో రాయితీల కోసం సంబంధిత యాజమాన్యంతో మాట్లాడి పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. పోలీస్ శాఖలోభాధ్యతయుతమైన విధులు నిర్వహిస్తున్న హెూంగార్డు ఆఫీసర్లు తమ సమస్యల పరిష్కారానికి సరైన మార్గంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. క్రమశిక్షణ కలిగిన పోలీస్ శాఖలో నిబంధనలు అతిక్రమించి క్రమశిక్షణ ఉల్లంఘనకు పాల్పడవద్దని సూచించారు. హెూంగార్డు విభాగం నియమ,నిబంధనలు ఈ సందర్భంగా వివరించారు. ఆనంతరం హెూంగార్డు ఆఫీసర్ల విశ్రాంతి కోసం నిర్మిస్తున్న బ్యారక్ ను సందర్శించి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా హెూంగార్డు ఆఫీసర్లు పోలీస్ కమిషనర్ కి విన్నతుల పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన పోలీస్ కమిషనర్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్ ప్రసాద్ రావు,ఎస్బీ ఏసీపీ సాంబరాజు పాల్గొన్నారు.


# ఎరువుల దుకాణాల తనిఖీలు





**తరంగాలు/ ప్రతినిధి,కే సముద్రం:**
కోరుకొండ పల్లి గ్రామంలో వర్షాకాలం 2024 పంట సాగు పునపరిశీలన భాగంగా మహబూబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచారకులు అజ్మీరా శ్రీనివాసరావు పంట క్షేత్రాలను సందర్శించి,రైతులకు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. వారు ప్రస్తుతము వివిధ పంటలలో పురుగులు మరియు తెగుళ్ల నివారణ చర్యల మీద పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఈ సంవత్సరం నుండి తెలంగాణ ప్రభుత్వం వరి సన్న ధాన్యానికి క్వింటాల్కు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నందున,హార్వెస్టర్ తో కటింగ్ చేసే సమయంలో హార్వెస్టర్ స్పీడు 18 నుంచి 20 ఆర్ పి యం ఉండే విధంగా చూసుకొని కటింగ్ చేయించుకున్నట్లయితే, వరి ధాన్యం గింజ డామేజ్ కాకుండా ఉంటుందని కోరారు. అదేవిధంగా కోసిన తర్వాత ధాన్యంలో ఎటువంటి మట్టి పేలాలు కల్వకుంట జాగ్రత్త పడి,వారి పంట క్షేత్రంలోనే ఆరబోసుకుని 17 శాతంలోపు తేమ వచ్చేటట్టుగా చూసుకొని కొనుగోలు సెంటర్లకు తీసుకురావాలని,అదేవిధంగా రైతుల యొక్క బ్యాంక్ ఎకౌంటు ఆధార్ కోసం అనుసంధానం చేసుకోవాలని, తద్వారా రైతులకు ఓటిపి వస్తుందని అవగాహన కలిగించారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ సంఘం కేసంద్రమును మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్నతో కలిసి తనిఖీ చేసి పలు రికార్డులు రిజిస్టర్లు,పి ఓ ఎస్ మిషన్ మరియు గోడౌను తనిఖీ చేసారు. వ్యవసాయ అధికారి వెంకన్న మాట్లాడుతూ ప్రతి డీలరు రైతులకు కావలసిన ఎరువులను,ఈ-పాస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మాలని,ప్రతి రైతు తమ కావలసిన ఎరువులను తీసుకునేటప్పుడు తప్పనిసరిగా ఆధార్ కార్డు మీద మాత్రమే కొనుగోలు చేయాలని వారు కోరారు. ప్రతి డీలరు,స్టాక్ రిజిస్టర్లు,బిల్ బుక్కులు,ఇన్వాయిస్లు,పీవోఎస్ మిషన్,స్టాక్ బోర్డు లు ప్రతిరోజు అప్డేట్ చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి.వెంకన్న మరియు,పి ఎస్ ఎస్ సి ఓ వెంకటాచలం,వ్యవసాయ విస్తరణ అధికారి రవివర్మ,పి ఎస్ ఎస్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## తాడేపల్లి వైసిపి మాజీమంత్రి మేరుగ నాగార్జునపై తాడేపల్లి పోలీస్ స్టేషన్ లో మహిళ ఫిర్యాదు



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
తనను ఆర్ధికంగా మోసం చేశారంటూ మేరుగ నాగార్జున పై సీఐ కళ్యాణ్ రాజుకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన మహిళ కాంట్రాక్టు ఉద్యోగం ఇప్పిస్తానంటూ 90 లక్షలు రూపాయలు తీసుకుని ఆర్ధికంగా మోసం చేశాడంటూ మాజీ మంత్రి నాగార్జున పై బాధితురాలు ఫిర్యాదు తనకు న్యాయం చేయాలని కోరుతూ తాడేపల్లి పోలీసులను ఆశ్రయించిన మహిళ తనకు ప్రాణహాని ఉందంటూ పోలీసుల ఎదుట వాపోయిన బాధితురాలు.

## గూడూరు లో జుర్రు రాజు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సదరు పండుగ వేడుకలు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో దీపావళి పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని జుర్రు రాజు యాదవ్, జుర్రు వేణు గోపాల్ యాదవ్, జుర్రు శివ ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో సదరు పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సదరులో హర్యానా దున్నపోతులు ఆటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సదరును టోల్ ప్లాజా నుండి గూడూరు గ్రామం వరకు పెద్ద ఎత్తున దున్నపోతులతో ర్యాలీ నిర్వహించారు.

# పేద ప్రజల నివాసాలను కూల్చి రోడ్లు వేయటం అన్యాయం

**-సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
పేద ప్రజల నివాసాలను కూల్చి రోడ్లు వేయొద్దనీ సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం 28 వ డివిజన్ ప్రకాష్ నగర్ లో గాయత్రి కోల్డ్ స్టోరేజ్ ముందు నుండి ఇదివరకు రైతులు తమ పంట పొలాల కోసం తమ పొలాలకు నీరు పారడానికి వాళ్ళ సొంత పొలాల్లో నుండి కాలువను తీసుకోవడం జరిగింది అలాంటి కాలవ పోను పోను మురికి కాలువగా మారింది అట్టి మురికి కాలువను పూడ్చినారు. ఇప్పుడు దానిమీద 60 అడుగుల రోడ్డు వేయాలని స్థానిక కార్పొరేటర్ అధికారులు కలిసి 60 అడుగుల రోడ్డు ప్రపోజల్ పెట్టారు. గత 40 సంవత్సరాల నుండి ప్రజలు స్థలాలు కొనుక్కొని గవర్నమెంట్ వారికి రిజిస్ట్రేషన్ ఫీజు కట్టి రిజిస్ట్రేషన్ చేసుకొని ఇంటి పన్నులు కట్టుకొని కరెంటు బిల్లులు కట్టుకొని నివాసాలు ఉంటున్నారు అలాంటి వారి ఇండ్లకు రోడ్డు పేరుతోటి కూల్చి వేస్తామని ఇళ్లకు అధికారులు కార్పొరేటర్ కలసి రెడ్ మార్కులు పెట్టినారు. ప్రజలు భయాందోళనకు గురై సిపిఎం పార్టీని ఆశ్రయించారు. సిపిఎం 3 టౌన్ కమిటీ ఆధ్వర్యంలో 28వ డివిజన్ ప్రజల దగ్గరికి వెళ్లి పరిశీలించడం జరిగింది. పరిశీలించిన తర్వాత స్థానిక ప్రజల తోటి జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు మాట్లాడుతూ అక్కడ గతంలో కోల్డ్ స్టోరేజ్ ఎదురుంగా సైడ్ కాలువను కూడా నిర్మించడం జరిగింది. ఆ సైడ్ కాలవ గోడ పక్కన నుండి రోడ్డు వేస్తే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుంది సుమారు 45 అడుగుల రోడ్డు వెడల్పు వస్తుంది. లోపలకు పోయే రోడ్డు కాబట్టి అంత రోడ్డు సరిపోతుంది. ప్రజలకు సౌకర్యంగా ఉన్న ప్రాంతాలలో వేయాల్సిన చోట రోడ్లు విశాలంగా వేయడం లేదు ట్రాఫిక్ కి చాలా అంతరాయం కలుగుతున్న రోడ్లను వదిలేసి ప్రజలకు అవసరం లేని చోట రోడ్లు వెడల్పు చేస్తామంటున్నారు. ఉదాహరణకు పొట్టి శ్రీరాములు రోడ్డు చాలా ఇరుకుగా ఉంటుంది హర్కారాభావి సెంటర్ నుండి శివాలయం గుడి వరకు చాలా ఇరుకు రోడ్డు అది ఒక్క ఆటో ఎదురుగా వస్తే కారు ఎదురుగా వస్తే పోలేని పరిస్థితి గంటలు గంటలు వేచి ఉండాల్సిన పరిస్థితి రోడ్డు అది అలాంటి రోడ్లు చాలా ఉన్నాయి ఖమ్మంలో అలాంటి రోడ్లన్నీ వెడల్పు చేయకుండా అవసరం లేని చోట రోడ్లను వెడల్పు చేసి ప్రజల ఇండ్లను కూల్చివేయడం చాలా బాధాకరం. కాబట్టి వెంటనే ప్రజలకు అవసరమైన అంతవరకు అక్కడ స్థానికంగా ఎంతయితే అవసరం ఉంటుందో అంతా వెడల్పు రోడ్డుని వేయాలని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను కలుపుకొని ఉద్యమాలు చేస్తామని ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జరిగిన జనరల్ బాడీ లో సిపిఎం పార్టీ ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు,సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ హిమామ్, రంగు హనుమంత చారి, యమ్మని వెంకటేశ్వర్లు,నాయిని నరసింహారావు, మహిళా సంఘం జిల్లా నాయకురాలుగుడిమెట్ల రజిత,లక్ష్మణ్, రేణుక,లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నలను రారాజు చేసే అసలైన నేస్తం త్రిమూర్తి సీడ్స్

**-సేల్స్ ఆఫీసర్ శ్యామ్.**



**తరంగాలు/నర్సంపేట ఆర్సీ:**
ఖానాపురం మండలం రంగాపురం గ్రామంలో చట్టబోయిన ప్రవీణ్ అనే రైతు కి సంబంధించిన 10 ఎకరాల భూమిలో వరి పంటను సాగు చేయడంతో అధిక దిగుబడి వచ్చింది. శుక్రవారం 100మంది రైతులు ఇతర గ్రామాలనుండి రంగాపురం గ్రామంలో చట్టబోయిన ప్రవీణ్ వ్యవసాయ క్షేత్రన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో ప్రవీణ్ మాట్లాడుతూ..త్రిమూర్తి స్లిమ్ సీడ్స్ ద్వారా తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడి వచ్చిందన్నారు. త్రిమూర్తి స్లిమ్ సీడ్స్ ఎక్కువ లాభాలను అర్పించడానికి రైతులకు తోడుగా ఉంటుందని తెలిపారు. అనంతరం వరంగల్ త్రిమూర్తి సేల్స్ ఆఫీసర్ శ్యామ్ దిగుబడి పంటల కోసం త్రిమూర్తి విత్తనాలను వాడడం మంచిదని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ పాలకుర్తి వెంకటేశ్వర్లు,నర్సంపేట వెంకటేశ్వర ఏజెన్సీ తొగరు శ్రీనివాస్ రెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.


## జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు





**తరంగాలు,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం), మోత్కూర్,అడ్డగూడూరు, మోటాకొండూర్, గుండాల, ఆలేరు మండలాల్లో జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా పర్యటించి తనిఖీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి సామాజిక సర్వే కార్యక్రమం నిర్వహణలో పాల్గొనే స్పెషల్ ఆఫీసర్లు, అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని అన్నారు. ఆయా మండల కేంద్రాల్లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను,అంగన్వాడీ కేంద్రాలను, తహసీల్దార్ ఆఫీసులు, ఎంపిడిఓ ఆఫీసులను,ఐకేపీ, వ్యవసాయ మార్కెట్ కొనుగోలు కేంద్రాలను శుక్రవారం రోజు జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా పర్యటించి తనిఖీ చేశారు. ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ లోని ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.కొనుగోలు కేంద్ర నిర్వహకులను వడ్లు కాంట చేయటం లేదు అని అడిగారు, లారీలు రావటం లేదా అని అడిగారు. నిర్వహకులు మిల్లు అలాట్ కాలేదు అని తెల్పగా అధికారులకు త్వరత్వరగా ఏర్పాట్లు పూర్తి చేయాలని అదేశించారు. వీరి వెంటా జేసీ, డీఎఓ, మండల్ స్పెషల్ ఆఫీసర్,తహశీల్దార్, ఎంపీడీఓ, డిటీ, ఆర్ఐ, ఏఈఓ, ఏపీఎం, వీఓఏ, రైతులు ఉన్నారు.

## ప్రభుత్వం మారితే శంకుస్థాపన శిలాఫలకాలు మార్చుతారా...!!







**-ఒక అధికారిక శిలాఫలకం ఉండగా మరొకటి ఏర్పాటు చేయటం**
**-అప్పటి ప్రజాప్రతినిధులను అగౌరవ పరిచినట్లవుతుంది.**

**తరంగాలు/ దామెర**
పరకాల నియోజకవర్గం లోని దామెర మండలంలోగత ఎమ్మెల్యే ధర్మారెడ్డి మంజూరు చేయించిన నిధులను మేము తీసుకొచ్చామని చెప్పుకోవడం సమంజసమేనా. ఒక అధికారిక శిలాఫలకం ఉండగా మరొకటి ఏర్పాటు చేయటం వల్ల అప్పటి ప్రభుత్వాన్ని. అప్పటి ప్రజాప్రతినిధులను అగౌరవ పరిచినట్లవుతుంది. దీనికి అధికారులు బాధ్యత వహించాలి. దామెర మండలం సింగరాజుపల్లి గ్రామం నుండి హరిచంద్ర నాయక్ తండా వరకు అప్పటి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సింగరాజుపల్లి, వెంకటాపూర్, ల్యాదేళ్ల ,హరిచంద్రనాయక్ తండా గ్రామాల రైతుల కోరిక మేరకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఒప్పించి జి. ఓ నం.244, 5-9-2023 రోజున ఎస్ టి ఎస్ డి ఎఫ్ గ్రాంటు ద్వారా రూ.304.00 మూడు కోట్ల నాలుగు లక్షల నిధులు మంజూరు చేయించి..అప్పటి అధికారులు, ప్రజలు ,అప్పటి ప్రజా ప్రతినిధుల సమక్షంలో 2-10-2023 రోజున శంకుస్థాపన చేసి శిలాఫలకం ఏర్పాటు చేసినారు. కానీ కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కొత్తగా నిధులు మంజూరు చేయించకుండా అదనపు పనులు తీసుకోరాకుండ పాత పనికే మళ్ళీ శంకుస్థాపన చేయడం విడ్డూరంగా ఉంది. ఇది గారడి మాటలతో ప్రజలను మోసం చేయటం అవుతుంది. ఈ కార్యక్రమంలో దామెర మండలపార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**-వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా**

**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు.శుక్రవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి సర్వేపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారదా మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ విధి విధానాలను తెలిపారు.ప్రజల సామాజిక,ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ,కుల వివరాలను ఈ సర్వేలో సేకరిస్తామని అన్నారు.సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు .గ్రామ,మండల, జిల్లా స్థాయి అధికారులను ఎంపిక చేయాలని,సీఆర్పీ,గెస్ట్ టీచర్ల సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు.నవంబరు 6 నుంచి సర్వే ప్రారంభించాలని,కుటుంబ సభ్యుల ఆధార్కార్డు,రేషన్కార్డు, ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. అధికార యంత్రాంగం సమన్వయంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా చేపట్టాలని సూచించారు.జిల్లా అధికారి నుండి



క్షేత్రస్థాయి అధికారి వరకు సమన్వయంతో పనిచేస్తూ ఏ తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలన్నారు.సర్వే నిర్వహణ షెడ్యూల్ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం సామాజిక విద్య, ఆర్థిక ఉద్యోగ, రాజకీయ కుల అంశాలపై నిర్వహించే సర్వేకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ నెల ఆరో తేదీ నుండి నిర్వహించే ఇంటింటి సర్వేకు అధికారులు సన్నద్ధం కావాలన్నారు.మండలాల వారీగా ఎంపీడీవోలు, తహసీల్దార్లు ఎన్యుమరేటర్లను ఎంపిక చేసి వారి వివరాలను బ్లాక్ల వారీగా అందజేయాలన్నారు. డిజిటలైజేషన్ కోసం డేటా ఎంట్రీ ఆపరేటర్లను ఏర్పాటు చేయాలన్నారు.ఒక్కో ఎన్యూమరేటర్కు 150 కుటుంబాల బాధ్యత అప్పగించాలన్నారు. అన్ని కుటుంబాల డాటాను ఎన్యుమరేటర్లు సేకరించాలన్నారు. సర్వే చేసిన ఇళ్లకు స్టిక్కర్ అంటించాలన్నారు.సర్వేను ఎటువంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంట్లో నివసించే వారి సంఖ్య,ఆధార్, రేషన్ కార్డులు,భూముల సమగ్ర వివరాలు దగ్గర ఉంచుకోవాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ముఖ్య కార్య నిర్వహణ అధికారి రామిరెడ్డి, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ వెంకటరమణ, తహసీల్దార్ విజయ్ సాగర్, ఎంపీఓ ధనలక్ష్మి, ఏఎస్ఓ రాజు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఎన్యూమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ డీఎంఅండ్ హెచ్ఓ కు సన్మానం చేసిన ఎన్.హెచ్.ఎం ఉద్యోగులు



**తరంగాలు ప్రతినిధి /వరంగల్ :**
వరంగల్ జిల్లా డీఎంహెచ్ వోగా డాక్టర్ బి. సాంబశివరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో డాక్టర్ బి. సాంబశివరావు కు ఘనంగా శాలువాలు కప్పి,పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డీ.ఎం.అండ్.హెచ్.ఓ మాట్లాడుతూ... ఉద్యోగుల సమస్యలు తప్పకుండా పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఎన్ హెచ్ఎం (జాతీయ ఆరోగ్య మిషన్) కార్యక్రమాలు విజయ వంతం చేయాల డి ఎం హెచ్ ఓ ఉద్యోగులను కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా , ఎన్ హెచ్ ఎం వరంగల్ జిల్లా అధ్యక్షులు జన్ను కొర్నెల్, ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, జాయింట్ సెక్రటరీ ఏకుల చిరంజీవి, ఎం. శ్రీనివాస్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ అశోక్, యువనేత మురళి, పల్లె దావఖన డాక్టర్ పుట్ట మహేందర్ రావు , డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ అర్చన , డిస్టిక్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సునీత, డాటా ఎంట్రీ ఆపరేటర్ మధు, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ ఓ. సందీప్ కుమార్ , బండి రాజేష్, వరంగల్ జిల్లా నాయకులు భోట్ల శ్రీనివాస్, వైకుంఠం, తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ పోతే సిఇఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయండి.

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**

**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
సెల్ ఫోన్ యజమానులు తమ ఫోన్ పోగొట్టుకుంటే చింతించవద్దని,తక్షణమే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ప్రజలకు సూచించారు.శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెల్ ఫోన్ యజమానులు పోగొట్టుకున్న సెల్ ఫోన్ల స్వాధీనంకు సంబందించి సిసిఎస్ పోలీసుల ఆధ్వర్యంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ కనుగొని పోలీస్ స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్ల ను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతులమీదుగా సెల్ ఫోన్ యజమానులకు అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దొంగతనం కాని పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ సిసిఎస్ తో పాటు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు 8226 సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయగా ఇందులో 4931 సెల్ ఫోన్లను గుర్తించి



అందులో ఇప్పటి వరకు 3257 సెల్ ఫోన్ల ను స్వాధీనం చేసుకొని సెల్ ఫోన్ యజమానులకు అందజేయడం జరిగిందని అన్నారు.గత వారం రోజులుగా సిసిఎస్ పోలీసులు శ్రమించి మరో 55 కు పైగా సెల్ ఫోన్ల ను గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగిందని, సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్ సి.ఇ.ఈ.ఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు.ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సి.ఇ.ఐ. ఆర్ పోర్టల్ (https://www.ceir.gov.in) నందు బ్లాక్ చేసి, సంబందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో క్రైమ్ ఏసీపీ భోజరాజు, సిసిఎస్ ఇన్స్పెక్టర్లు బాలాజీ వర ప్రసాద్ , రఘుపతి రెడ్డి, ఐటీ కోర్ హెడ్ కానిస్టేబుల్ మాధవరావు, హెడ్ కానిస్టేబుల్ , కానిస్టేబుల్ శ్రీనివాస్ తో పాటు ఐటీ కోర్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

## మత్స్యకారుల ఆర్థికాభివృద్దే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**



మత్స్యకారుల ఆర్థిక అభివృద్దే ప్రజా ప్రభుత్వ ధ్యేయంగా పని చేస్తుందని వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో మత్స్యకార సంఘం వారి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పంపిణీ చేసిన రెండు లక్షల చాప పిల్లలను ఇల్లంద గ్రామ ఊర చెరువులో వదిలారు.అనంతరం వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ మాట్లాడుతూ వర్ధన్నపేట మండలంలోని అన్ని వర్గాల ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కృషి చేస్తున్నారని స్పష్టం చేశారు.ఇందులో భాగంగా చెరువులో చేప పిల్లలను ఉచితంగా అందిస్తున్నట్లు స్పష్టం చేశారు.దీని ద్వారా మత్స్యకారుల జీవన భృతి పెరిగి సంతోషంగా ఉండాలని అదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు.అన్ని కులాలకు సముచిత స్థానాన్ని అందించడంలో భాగంగా కాంగ్రెస్ పథకాలు తీసుకొస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లంద గ్రామ మాజీ సర్పంచ్ సుంకరి సాంబయ్య, మత్స్య శాఖ అధ్యక్షులు సుంకరి స్వామి,ఉపాధ్యక్షులు మట్టపెల్లి సుభాష్,కుల సంఘం పెద్దలు పిట్టల భాస్కర్,పిట్టల కుమారస్వామి,కొండ ఉప్పలయ్య, సుంకరి బిక్షపతి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్,సోడెం నాగయ్య,గుర్రపు ఉప్పలయ్య, కుమ్మం రాములు,పిట్టల ప్రభాకర్,పోలబోయిన సదానందం, నిమ్మనబోయిన పైడి,తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

## విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ లు అందజేసిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి



**తరంగాలు ప్రతినిధి/ పాలకుర్తి :**
కొడకండ్ల మండలం మొండ్రాయి జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలోని 120 మంది విద్యార్థిని,విద్యార్థులకు దాతలు రాపాక సోమన్న, ధరావత్ వెంకన్నల ఆద్వర్యంలో స్పోర్ట్స్ యూనిఫామ్ లను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ముఖ్య అదితిగా హాజరై పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి, పాఠశాల చైర్మెన్ కృపా రాణి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్, నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు మచ్చ మల్లేశ్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి సేవా సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం

**రఘునాధపల్లి/ తరంగాలు**



ఈరోజు అమావాస్య సందర్భంగా రఘునాథపల్లి మండలం లో వాసవి సేవా సంఘం ఆధ్వర్యంలో ఈరోజు మహా అన్నదాన ప్రసాద కార్యక్రమం లో ఆర్యవైశ్య రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పోకల శివకుమార్ మరియు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గంద వీరయ్య మరియు వాసవి సేవా సంఘం అధ్యక్షులు ఓరుగంటి శంకర్ లింగం మరియు ఆర్యవైశ్య సంఘం జోనల్ చైర్మన్ తుమ్మలపల్లి సోమేశ్వర్ మరియు జిల్లా కార్యదర్శి బస్సు శ్రీనివాస్ మరియు ఆర్యవైశ్య సేవాదళ్ జిల్లా డైరెక్టర్ కూరేళ్ల ఉపేందర్ మరియు జిల్లా డైరెక్టర్ రవీందర్ జిల్లా యూత్ కోశాధికారి గందె లిరిల్ కుమార్ గారు పోకల భోజనాధం తదితరులు పాల్గొన్నారు...

## చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు దీపావళి




**తరంగాలు /నర్సంపేట ఆర్సీ :**
వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని ఆర్టీసీ డిపో బస్టాండ్ ఆవరణలో గురువారం సిబ్బంది దీపావళి పూజలు నిర్వహించారు. సంప్రదాయ పద్ధతిలో మహిళా సిబ్బంది అరటి పండ్లు, మిఠాయిలు, సోంపు వాయినంగా ఇచ్చుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి పండుగ జరుపుకుంటారని నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి అన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ భవాని, సూపర్వైజర్లు,తదితరులు ఉన్నారు.

## బాధితురాలికి ఆర్థిక సహాయం అందజేసిన....

**-ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి...**



**తరంగాలు ప్రతినిధి/ రాయపర్తి :**
రాయపర్తి మండలం పెర్కవేడు గ్రామానికి చెందిన ఎండి చాంద్బి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయం మాజీ సింగిల్ విండో చైర్మన్ ఆకుల సమ్మయ్య, ఎస్ఆర్ఆర్ ప్రతినిధి, తెలంగాణ రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేందర్ నాయక్ రాథోడ్ ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.వెంటనే స్పందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ 5వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాకు మా కుటుంబానికి అండగా ఉన్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డికి ఎల్లప్పుడు రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బందు రాజు, అయిత వెంకన్న,కొంక కుమారస్వామి, గారే భాస్కర్, దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే యశస్వినీ రేడ్డి..**

**తరంగాలు ప్రతినిధి /పాలకుర్తి :**
రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. శుక్రవారం కొడకండ్ల మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామంలో రైతు సేవా సహకార సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ముఖ్యఅతిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు.రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని,వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు. ఇక భారతదేశానికి ఆనాడు రైతులకు లక్ష రుణమాఫీ,నేడు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదే అని అన్నారు.దేశానికే అన్నం పెట్టే ధాన్యగారంగా తెలంగాణ మారుతుందని తెలిపారు.ప్రతి దానం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దు అని సూచించారు.రైతులు తీసుకొచ్చిన



ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఎమ్మెల్యే వెంట బ్లాక్,మండల పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్, సీనియర్ నాయకులు వెంగళ్ రావు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్,మాజీ సర్పంచ్ మధు,క్రాంతి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్థానిక రైతులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన

# మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి





**తరంగాలు /నల్లబెల్లి:**
నల్లబెల్లి మండలంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. నల్లబెల్లి మండలంలోని ఎర్ర చెరువు తండా మాజీ ఉపసర్పంచ్ లావుడియా రమేష్ తండ్రి లావుడియా లాలు మొదటి వర్ధంతికి హాజరై ఆ కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం బూల్య తండలో బాణోతు బాలు తల్లి సరోజన ఇటీవల మరణించగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం గోవిందా పూర్ గ్రామంలో పెంబర్తి నరేష్ తండ్రి పెంబర్తి సాంబయ్య ఇటీవల మృతిచెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు. గోవిందపూర్ గ్రామంలో కుంజే సునీల్ ఆర్థిక ఇబ్బందులతో మృతిచెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. బజ్జు తండా గ్రామంలో తేజవత్ రాజన్న క్యాన్సర్ వ్యాధితో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. రాంపూర్ ఎంపీటీసీ అజ్మీర సామ్య క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా వారి ఇంటికి వెళ్లి సామ్యాను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తో పాటు నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోత్ సారంగపాణి, పిఏసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళి,మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఊడుగుల ప్రవీణ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోటి లింగాచారి, మాజీ వైస్ ఎంపీపీ గందే శ్రీనివాస్ గుప్తా, క్లస్టర్ ఇంచార్జ్ మామిండ్ల మోహన్ రెడ్డి, ఊరటి అమరెందర్, సపవత్ దేవ్ సింగ్, గువ్వ రాజు గన్నారం అఖిల్, పోగుల చిరంజీవి తో పాటు ఆయా గ్రామాల గ్రామ పార్టి అధ్యక్షులు,మాజి ప్రజా ప్రతి నిధులు పార్టి ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు సహకరించిన కంపెనీల యాజమాన్యాలకు కృతజ్ఞతలు

**-కార్మిక నాయకులు చింతల నాగరాజు**



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో జీడిమెట్ల పారిశ్రామిక వాడలో దీపావళి సందర్భంగా జీడిమెట్ల లో చింతల నాగరాజు యూనియన్ అధ్యక్షులుగా ప్రాతినిథ్యం వహిస్తున్న పలు కంపెనీల ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు చింతల నాగరాజు ను కలిసి బోనసు శాలరీ బోనస్ ఇప్పించినందుకు ధన్యవాదాలు తెలియజేసారు.ఈ సందర్భంగా కార్మిక నాయకులు చింతల నాగరాజు మాట్లాడుతూ కార్మికులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేసీ సాలరీ తో పాటు బోనస్ ఇచ్చినందుకు కంపెనీ యాజమాన్యాలను అభినందించారు.అదే విదంగా కార్మికుల పట్ల కంపెనీ యాజమాన్యాలు సోదర భావం తో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, వాసు నాయుడు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఉన్నత శ్రేణి విద్యను అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల నాయకులు కుల్ల యాకాంతం**

**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:**



రాష్ట్రంలోని ప్రతి విద్యార్థిని విద్యార్థికి ఉన్నతశ్రేణి విద్యను అందించడం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల నాయకులు కుల్ల యాకాంతం అన్నారు. టీ-శాట్ ద్వారా రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి ఉన్నత శ్రేణి విద్యను అందించాలని ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. భవిష్యత్తులో, నాణ్యమైన డిజిటల్ కంటెంట్ ను ఉన్నత విద్యనభ్యసించే వారికి అందించే విధంగా ఉమ్మడి ప్రణాళిక రూపొందించడం జరిగింది. ఉన్నత విద్య ప్రసారాలను టీ-శాట్ ద్వారా అందించేందుకు సిద్ధంగా ఉన్నారు.ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణా రెడ్డి టీ శాట్ కార్యాలయ సందర్శన చేశారు.ప్రాథమిక,ఇంటర్ విద్య,పోటీ పరీక్షలకు, ఉపయోగపడే విధానాన్ని టీ-శాట్ సీఈవో వేణుగోపాల్ రెడ్డి వివరించారు. యువత భవితే మన ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల నాయకులు కుల్ల యాకాంతం అన్నారు.